THE ANDHRAPATRIKA-MADRAS.

ఆంధ్రపత్రిక

31831

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 154 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. గురువారం 4-9-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

బొంబాయి అమ్మకాలపన్ను బిల్లుపై ఉన్నతాధికారుల పరిశీలన

ఈజిప్టు, సుడాన్ రాజుగ రెండవ ఫారూఖ్ పరిగణన

భారత ప్రభుత్వ నిర్ణయం

సుడాన్ భవిష్యత్తును ప్రజలే నిర్ణయించుకోవాలని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: కైరోలోని నూతన భారతీయ రాయబారి ఈజిప్షన్ ప్రభుత్వానికి సమర్పించబోయే యోగ్యతాపత్రాలలో, అహ్మద్ ఫారూఖ్ ఈజిప్టుకే కాక సూడాన్‌కు కూడ రాజుగ వ్యవహరించబడగలడని తెలుస్తున్నది.

ఈజిప్షన్ ప్రభుత్వం కోరికపై ఈజిప్టురాజును సూడాన్ రాజుగా కూడా గుర్తించడానికి భారత ప్రభుత్వం నిశ్చయించినట్లు విదేశాంగశాఖ ఈ వేళ ప్రకటించింది. అయితే, ఈ గుర్తింపువల్ల, ఈజిప్టుకు సూడానుకు మధ్యవున్న రాజకీయ వివాదాలలో తాము ఏ ఒకరిపక్షాన్ని గాని వహిస్తున్నట్లు భావించకూడదని భారత ప్రభుత్వ విదేశాంగ కార్యాలయం స్పష్టం చేసింది.

"సూడాన్ విషయంలో భారత ప్రభుత్వం తనవైఖరి ఏమిటో లోగడ అనేక పర్యాయాలు వివరించివుంది. సూడాన్ భవిష్యత్ ప్రతిపత్తిని నిర్ణయించవలసింది సూడాన్ ప్రజలేననీ, సూడాన్ ఈజిప్టుల పరస్పర సంబంధాలు ఏ ఒకరి ఇష్టాయిష్టాలనో అనుసరించకాక ఉభయపక్షాలకు అంగీకారయోగ్యమైన విధంగా సంతరించబడాలనీ భారత ప్రభుత్వం మొదట్నుంచీ అభిప్రాయపడుతున్నది. ఈజిప్షన్ ప్రభుత్వంతో భారత ప్రభుత్వం ఇటీవల జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలవల్ల ఈజిప్షన్ ప్రభుత్వం విధానంగూడా ఇదేనని స్పష్టమైంది. కాబట్టి, ఈజిప్టు రాజును సూడాన్ రాజు అనే బిరుదుతో వ్యవహరించటంలో తనుకు వేరే రాజకీయమైన ఉద్దేశ్యాలేవీ ఆపాదించకూడదని ప్రభుత్వం ఆ ప్రకటనలో కోరింది.

భారత రాయబారి

ఇదివరకు చైనాలో రాయబారిగా వున్న సర్దార్ కె. యం. పణిక్కర్

(2 వ పేజి చూడుడు)

అంతర్జాతీయ సంఘసేవా సమావేశం

గవర్నరు విరాళం

మదరాసు సెప్టెంబరు 2: మదరాసులో జరుగుతుంటె అంతర్జాతీయ సంఘసేవా సమావేశం ఖర్చులకుగాను మదరాసు గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశా గారు రు 1000 విరాళమును దయతో నొసగి యున్నారని ఆహ్వాన సంఘ గౌరవ కార్యదర్శి మిసెస్ క్లబ్‌వాలా గారు తెలుపుతున్నారు.

మదరాసు సాంఘిక సేవా పాఠశాల

సైపాఠశాల విద్యార్థుల సంఘ ప్రారంభోత్సవం రేపు 4వ తేదీ ఉదయం 10 గం చెట్‌పట్ హారింగ్టన్ రోడ్డు నెం 58 గృహంలో యూనియన్ ప్రభుత్వ కార్మిక మంత్రి శ్రీ వి. వి. గిరిగారు జరుపుతారు.

ఢిల్లీకి రాష్ట్ర ఆర్థిక శాఖాధికారుల ప్రయాణం

అనేక క్లాజులపై విశదీకరణ అవసరమని కేంద్రప్రభుత్వసూచన

బొంబయి, సెప్టెంబర్ 3: బొంబయి అమ్మకాలపన్ను చట్టంపై బయల్దేరిన ప్రతికూలాందోళన ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఆ శాసనంలోని ప్రతిఒక్క క్లాజునూ శ్రద్ధగా పరిశీలిస్తున్నది. క్రిందటివారం రాష్ట్ర ఆర్థికమంత్రి డాక్టర్ జీవరాజమెహతా ఢిల్లీ వెళ్ళి ఆర్థికశాఖ స్టేట్ మంత్రి మహావీరత్యాగితో ఈశాసనాన్ని గూర్చి చర్చించారు.

ఇప్పుడు బొంబాయి ప్రభుత్వ ఆర్థికశాఖా కార్యదర్శి, న్యాయశాఖా కార్యదర్శి ఈ శాసనానికి సంబంధించిన రికార్డుల తీసుకొని ఢిల్లీ వెళ్లారు. కేంద్ర ప్రభుత్వోద్యోగులతో ఇవాళే సంప్రతింపులు ప్రారంభమౌతవి. డాక్టర్ మెహతా-మహావీర్ త్యాగీ మధ్య జరిగిన ప్రాతిపదిక చర్చలలో బొంబాయి ఒకపదును క్లాజులపై విశదీకరణ అవసరమైనట్లు భావింపబడింది. న్యాయశాస్త్ర సంబంధమైన కొన్ని ఆక్షేపణలను కూడా కేంద్ర ప్రభుత్వం ఆ సందర్భంలో పేర్కొన్నట్లు తెలుస్తున్నది. ఈ ఆక్షేపణలను కేంద్రప్రభుత్వ న్యాయశాస్త్రశాఖ పరిశీలించుతూ వుంది. ఈ పరిశీలన పూర్తి అయిన మీదట శాసనాన్ని కేంద్రప్రభుత్వ ఆర్థిక, వాణిజ్య, వ్యవసాయశాఖలు పరిశీలించగలవు.

ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న సంప్రతింపుల్లో అన్ని వ్యవహారాలూ పరిష్కారం కాకపోతే బొంబాయి ఆర్థికమంత్రి డాక్టర్ మెహతా తిరిగి ఢిల్లీ వెళ్లవచ్చును.

వీలైనంత శీఘ్రంగా శాసనాన్ని అమలు జరపాలనీ, లేకపోతే ప్రభుత్వ ఆయవ్యయ అంచనాలే తప్పిపోతాయనీ రాష్ట్రప్రభుత్వాధికారులు భావిస్తున్నారు. ప్రస్తుత వ్యవహారగతినిబట్టి చూస్తే అక్టోబరులో గాని ఈబిల్లు అమలుకు రానట్లు కన్పిస్తుంది.

మద్రాసు ప్రజాపార్టీ భవిష్యత్తు

ఢిల్లీవర్గాల అభిప్రాయం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: సోషలిస్టు-ప్రజాపార్టీలోకి మద్రాసులోని ప్రజాపార్టీవారంతా రాకపోవచ్చునని-కొందరు ప్రజాపార్టీవారు కాంగ్రెసులోకిగాని లోక్ పార్టీలోకిగాని పోవచ్చునని ఇక్కడ అనుకుంటున్నారు. ఇలా మద్రాసు ప్రజాపార్టీ విచ్ఛిన్నం కావటానికి కారణం, అఖిలభారత ప్రజాపార్టీ విధానానికి ప్రతికూలంగా మద్రాసు ప్రజాపార్టీ నాయకులు కమ్యూనిస్టులలో కలవటమేనని అర్థమవుతున్నది. సోషలిస్టులతో కలయిక ప్రయత్నంవల్లనైనా మద్రాసు ప్రజాపార్టీలో హెచ్చుమంది సభ్యులు మిగలవచ్చుననికూడా చెప్పబడ్తోంది. శ్రీ ఆదిత్యన్ ప్రజాపార్టీనుంచి దాదాపు నిష్క్రమించినట్లే ననికూడా సోషలిస్టు ప్రజాపార్టీవారు అనుకుంటున్నారు.

అక్టోబర్ మాసాంతంలో సోషలిస్టు ప్రజానాయకులు ఆరుగురు, భారత దేశం అంతా పర్యటించి ఈ కొత్త పార్టీ ఆదర్శ కార్యక్రమాల్ని ప్రచారం చేయాలనికూడా నిర్ణయించబడింది. ఈ ఆరుగురు: ఆచార్య నరేంద్రదేవ, ఆచార్య కృపలానీ, జయప్రకాశ్ నారాయణ్, అశోక్ మెహతా, రామమనోహర్ లోహియా, డా॥ పి. సి. ఘోష్.

సోషలిస్టు ప్రజాపార్టీవారెవ్వరూ ఇకనుంచి "శాంతి సమావేశాల"లో పాల్గొనటానికి వెళ్లూ ఉండరాదని, అవి కమ్యూనిస్టు సమావేశాలనికూడా మున్న కౌన్సిలో ప్రజాపార్టీ సోషలిస్టు పార్టీనాయకులు నిర్ణయించారట.

"యుద్ధ సన్నాహాలు కేవలం బెదిరింపులే"

అమెరికా-రష్యాలు సమాధానపడగలవని డాక్టర్ రాధాకృష్ణన్ ఆశాభావం

కలకత్తా, సెప్టెంబరు 2: "ఈ పరమాణు యుగంలో యుద్ధంవల్ల ఎట్టి ఘోరఫలితాలు కలుగుతవో అమెరికా రష్యాలకు బాగా తెలిసేవున్నది. ఈ కారణంచేతనే బుద్ధికుశలతకల అమెరికా, సూక్ష్మబుద్ధి అయిన రష్యా మరో యుద్ధానికి కారణభూతం కానోరుట లేదు." అని భారత రిపబ్లిక్ ఉపాధ్యక్షులు డా॥ రాధాకృష్ణన్ గారు నేడు ఇక్కడ ప్రకటించారు.

పత్రికాప్రతినిధులతో ప్రసంగిస్తూ ఉపాధ్యక్షులు ఇలా అన్నారు: యుద్ధ ఫలితాలు అందరికి తెలిసివుండడంవల్ల మీకుగాని, నాకుగాని, మరెవ్వరికిగాని ఉపద్రవంలేదు. యుద్ధసన్నాహాలు జరుగుతున్న మాట నిజమే. కాని ఈసన్నాహాలు పరస్పరము ఒండొరులను హెచ్చరించుకోడానికి జరుగుతున్నవని నాఅభిప్రాయము 'జాగ్రత్తగా, వుండండి! లేకపోతే ఫలితాలు మహావినాశదాయకంగా వుంటవి' అని హెచ్చరించుకోడానికి ఈసన్నాహాలు జరుగుతున్నవి. నేను శాంతికాముకను అమెరికా రష్యాలు శాంతిస్థాపనావకాశాలను పరిశీలిస్తవని ఆశిస్తున్నాను సోవియటు యూనియనులో భారత రాయబారిగా నేను కొంతకాలము వున్నాను. ఆదేశంసంగతి నాకుబాగా తెలుసును. మరొకయుద్ధం చేసే రష్యాకు లేదు. గతయుద్ధంలో దేశం మూడోవంతు శత్రువులచే జర్జరితమైంది. ప్రతికుటుంబానికి విఘాతం కలిగింది. గాయపడినవారి జాబితా కోట్లమంది వున్నారు. ఇట్టి దేశం మరొకయుద్ధం వాంఛిస్తుందని ఎలా నమ్మవచ్చు? వివిధదేశాలు పశుబలాన్ని ఆరాధించడం చూస్తే హిట్లరు మరణించినా అతడి తత్వం చావలేదని స్పష్టమవుతున్నది."

ప్రాంతీయ భాషలో కోర్టు విచారణలు

హైదరాబాదు న్యాయవాది సంఘం సూచన

హైదరాబాదు, సెప్టెంబరు 2: క్రిందికోర్టులలో వాదోపవాదాలు ప్రాంతీయభాషలలో కూడ జరుగనివ్వవలెననీ, తీర్పులు డిక్రీలూ మాత్రం ఇంగ్లీషులోనే ఉండాలని సూచిస్తూ హైదరాబాదు న్యాయవాది సంఘం తాలూకు నిర్వాహకవర్గం నేడొక తీర్మానం చేసింది. ఉర్దూను కూడ యథాప్రకారం కొనసాగింపనివ్వాలని కోరింది. ఇకపోతే, హైకోర్టులలో అర్జీల దాఖలునూ, వాదోపవాదాలనూ హిందీలోనో, లేదా ఉర్దూలోనో జరుపుటకు లాయర్లనూ వ్యాజ్యస్థులనూ అనుమతించదగునని కూడ సూచించింది.

చర్చిల్-ట్రూమన్ సూచనలపై సలహాదార్లతో మొసాదిక్ చర్చ

పర్షియా వైఖరిపై నూనె కమిషన్ సభ్యుడు కాసిం హసన్ వివరణ

టెహరాన్, సెప్టెంబరు 2: పెట్రోలు సమస్యా పరిష్కారం నిమిత్తం ట్రూమన్ చర్చిల్‌లు సంయుక్తంగా చేసిన ప్రతిపాదనలను గురించి ప్రధానమంత్రి మొసాదిక్ ఈ రాత్రి ఆర్థికనిపుణులతో సమాలోచనలు జరిపినట్లు తెలియవచ్చింది.

పర్షియా ఆయిల్ కమిషన్ సభ్యులైన కాసిం హస్సేబీ ఈ సంయుక్త ప్రతిపాదనలు తనకు ఎందువల్ల అంగీకారయోగ్యం కాలేదో వివరిస్తూ నేడొక ప్రకటన చేశారు. ఆ ప్రతిపాదనలను తాను ఆమోదించక పోవటానికి ఆయన చూపిన కారణాలివి:-

ఒకటి. పర్షియా ప్రభుత్వం ఈ వివాద విషయమై ఇంగ్లో ఇరానియన్ ఆయిల్ కంపెనీతో కాక బ్రిటిష్ అమెరికా ప్రభుత్వాలతోనే రాయబారాలు జరపాలని కోరటం.

రెండు. పర్షియాకు కోటి డాల

(2-వ పేజీ చూడుడు)

పెదరెడ్డి పాలెంలో స్త్రీహత్య

హంతకుడని అనుమానింపబడిన ఆమె భర్త లొంగుబాటు

నర్సారావుపేట, సెప్టెంబరు 2:- ఇక్కడికి 3 మైళ్లలో ఉన్న పెద్దరెడ్డిపాలెం గ్రామంలో, 15 రోజుల క్రితం ఆ గ్రామ కాపురస్థురాలైన కొమ్మనేడి వెంకటేశ్వర్లు భార్య (వయస్సు 20 సం॥రాలు) హత్యగావింపబడినది. కత్తితో పొడిచి హత్యచేశాడని అనుమానింపబడిన ఆమెభర్త వెంకటేశ్వర్లు, వారంరోజుల క్రితం లేనంతలో నే, స్థానిక సబ్ మేజిస్ట్రేటుగారి యెదుట హాజరుకాగా నిర్బంధంలో ఉంచారు. కేసు దర్యాప్తు జరుగుతున్నది. స్వ. ని.

తలలేని మొండెం, మొండెంలేని తల: ఒక నగర వర్తకుని అదృశ్యం

అన్నింట్నీ సమన్వయం చేయడానికిగల అవకాశాలపై పోలీసుల పరిశోధన

మదరాసు, సెప్టెంబరు 2: రాయపురం బీచ్ ఒడ్డున నిన్న సాయంత్రం గుర్తుపట్టటానికి వీలులేకుండా కుళ్ళిపోయిన మనిషి తలకాయ ఒకటి కనిపించింది.

పోలీసులు ఎంత వెదికినా ఈతలకాయకు సంబంధించిన శరీరంగాని, మరే ఇతర ఆధారాలుగాని కనబడలేదు. ఈ ప్రాంతీయులు ఆగస్టు 28 తేదీన సంధ్యవేళ ఒకడు గోనె సంచితో కాశిమోడ్ బీచ్‌కు వెళ్ళి ఖాళీసంచితో తిరిగి రావడం చూశామనటం తప్ప ఇతర భోగట్టా ఏమీ దొరకలేదు. కాళ్లు చేతులు నరికిన మొండెం ఒకటి ట్రంకు పెట్టెలో పెట్టింది ఇండోసిలోన్ ఎక్స్‌ప్రెస్‌లో కనిపించినట్లు పత్రికలు దీనికి ముడిపెట్టి కథను అల్లుతున్నట్లు తెలుస్తున్నది.

ఆగస్టు 29 తేదీన ఇండోసిలోన్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణీకుల బల్ల క్రిందనుంచి దుర్వాసన వస్తోందని ఫిర్యాదు చేయగ గార్డు ఒక ట్రంకు పెట్టెను బద్దలు కొట్టగ అందులో కాళ్లుచేతులు నరకబడిన మొండెం కనబడిందట. రైల్వే పోలీసులు శోధించి ఎవరో స్టేషన్‌లోనే ట్రంకు సామాను పెట్టెలో పెట్టి వుంటారని అనుకొని పరిశోధనను కొనసాగిస్తున్నట్లు తెలుస్తున్నది.

మొండెమును, ట్రంకును తీసుకొని వచ్చుటకు వెళ్లిన క్రైంబ్రాంచి స్పెషల్ ఆఫీసరునుంచి ఇవ్వాళ సాయంత్రం పోలీసు హెడ్ క్వార్టర్సుకు ఆ మొండెమును మార్గమధ్యంలో ఖననం చేసినట్లు రిపోర్టు అందింది. ఈవార్త అందిన వెంటనే పూడ్చిపెట్టిన శవాన్ని పైకి తీయించవలసిందిగ పోలీసు స్పెషల్ ఆఫీసరుకు ఉత్తర్వు చేశారు.

ఇది ఇట్లావుండగా పోలీసులకు ఇంకోవార్తకూడా అందింది. జార్జి టౌను నార్త్‌బీచ్‌రోడ్ కోయిల్ వీథిలో క్షేమవరీ వర్తకం చేసుకుంటున్న -ఆల వందాన్ అనే ఆయన ఆగస్టు 28 తారీఖు మధ్యాహ్నంనుంచి కనబడటం లేదు. ఆయన స్నేహితులకు, బంధువులకు పోలీసులు రాయపురంలో దొరికిన ఈ తలకాయను జనరల్ ఆస్పత్రిలో చూపించారు. కాని జరిలి అవికలమై పుచ్చిందువల్ల పట్టియివ్వనుపత్తే సాధ్యం కాలేదు. ఆలవందాన్ పెండ్లాము, ఒకరు శరీరాన్ని మాచినాడ ... సాగాయనున్న వర్తిదేవునట్లు తెలుస్తున్నది.

పోలీసులుదేశించిన ... ఇద్దరు స్నేహితులున్నారు. వారిద్దరు భార్యాభర్తలు. పోలీసు ఈదంపతుల దగ్గరనుంచి కొంత భోగట్టా తీయవచ్చని అనుకున్నారుగాని ఆవర్తకుడు మాయమైనప్పటినుంచి వీరుకూడా కనిపించటంలేదు. ఈ తల, ఆ మొండెం ఒకే మనిషిది అవునో కాదో తేల్చటానికిగాను లింబాపూరు రైల్వే పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ రత్నస్వామి మదరాసుకు వస్తున్నారు. క్రైం పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీ సింగారవేలు, పోలీసు అసిస్టెంటు కమిషనర్ శ్రీ దీనదయాళు, క్రైంబ్రాంచి ఇన్‌స్పెక్టరు శ్రీ రామనాథ అయ్యర్‌ల పర్యవేక్షణ క్రింద ఈ హత్యాపరిశోధన కొనసాగుతోంది.

మానముగుర్లలో దొరికిన మొండెం రాయపురంలో దొరికిన తల ఒకే వ్యక్తి అవునా కాదా అనే సంగతి తేల్చుకొనేందుకు ఆ పెన్నెముక తల లో సరిగా సరిపోతుందా లేదా అని పోలీసులు పరీక్ష చేయ సెంచిరున్నారు.

ఆ ట్రంకు పెట్టెలో ఒక నల్ల మొలత్రాడు ఒక పచ్చని మేజోడు ఉండినయి. పరారి అయినవారని అనుకొంటున్న దంపతులను వెదకటానికి పోలీసు జట్టులను బొంబాయి, బెంగుళూరు, మైసూరు మొదలగు స్థలాలకు పంపారు.

కాంగ్రెసు సభ్యులను చేర్చేగడువు పొడిగింపు

కాంగ్రెసు సభ్యులను చేర్చే గడువును సెప్టెంబరు 15 దాకా ఏ. ఐ. సి. సి. పొడిగించినట్లు తెలుస్తున్నదన్న విషయాన్ని మైసూరు కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎస్. ఎన్. వెంకటప్ప వెల్లడిచేసారు.

గ్రామపార్టీల కలహంలో తుపాకుల ప్రయోగం

జమ్ములమడుగు తా॥ గ్రామంలో ఒకని మృతి: పలువురికి గాయాలు

కడప, సెప్టెంబరు 3: జమ్ములమడుగు తాలూకా కోడూరు గ్రామమందు, రెండు పార్టీలవారికి జరిగిన కలహంలో ఒకవ్యక్తి మరణించాడు. అనేకమంది గాయపడ్డారు. ఈసంఘర్షణలో ఉభయపార్టీలవారు యథేచ్ఛగా తుపాకులు ఉపయోగించినట్లు తెలుస్తున్నది.

పోలీసులు ఆగ్రామం వెళ్లి కొంతమందిని అరెస్టు చేశారు.

జక్కంచర్ల గ్రామంలో కొట్లాట

ఒకని మరణం, 5 గురికి గాయాలు 5 గురి అరెస్టు

విజయవాడ, సెప్టెంబరు 2: బందరు తాలూకా జక్కంచర్ల గ్రామంలో రెండువర్గాలకు జరిగిన కొట్లాటలో ... తీవ్రంగా గాయపడి చనిపోయాడు. మరి ఐదుగురికి గాయాలు తగిలినవని యిక్కడి పోలీసు అధికారుల ద్వారా తెలిసింది. ... స్వ. ని.

మనిషి మీదుగా లారీ పోనిచ్చి శవాన్ని అడవుల్లో పారవేసిన ఉదంతం

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, సెప్టెంబరు 2: ఆదివారం ఉదయం విజయవాడ-బందరు రోడ్డు ... యిక్కడికి సుమారు 10 మైళ్ళ దూరంలో ఒక లారీ క్రింద ... పడి చనిపోయిన ... శవాన్ని ... తీసుకుపోయి ... అడవుల్లో పారవేసినట్లు ... పోలీసు అధికారులవలన తెలిసింది.

... పోలీసు అధికారుల కథనం ప్రకారం ... ఆ లారీ ... యిక్కడికి 80 మైళ్ల దూరంలో ... పారవేశారని తెలుస్తున్నది.

సమాచారము తెలియగానే కృష్ణా జిల్లా పోలీసు సూపరింటెండెంటు ... పరిశోధన జరుపుతున్నారు. ... సాగుతున్నది.

ట్యునీషియా సమస్యపట్ల అమెరికా వైఖరిలో మార్పు

సమాధానం కుదరకపోతే సమితి సమావేశం చర్చించగలదని ఎర్నెస్ట్‌గ్రాస్ ప్రకటన

న్యూయార్కు, సెప్టెంబరు 2: సమితి సమావేశం ప్రారంభం అయ్యేలోపుగా ట్యునీషియాలో ఇరు వర్గాల వారికి అంగీకారయోగ్యంగా వుండే ఒప్పందంగను కుదరకపోయిన సమంలో సమితిలో అధిక సంఖ్యాకులు ఈ సమస్య చర్చకు తీసుకురావచ్చు అని సమితిలో అమెరికా ప్రతినిధిగా పనిచేస్తున్న, ఎర్నెస్ట్ గ్రాస్, అన్నారు.

సమితికి వివిధ దేశాలనుంచి వచ్చిన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఆయన ఈ మాటలు చెప్పారు. ... అంటూ కుదరనమే అసాధ్యం కాగలదనికూడా ఆయన అన్నారు.

ఈసారి సమితి సమావేశంలో కొరియా సమస్య చర్చకు రావచ్చునని కూడా ఎర్నెస్ట్‌గ్రాస్ ఈ సందర్భంలో వెల్లడిచేసారు. అక్కడ జరుగుతున్న యుద్ధవిరమణ సంప్రదింపులను, ఇక్కడ ఈ సమస్యను చర్చకు పెట్టడానికి ముడిపెట్టడం తగదు. ఇప్పుడు ఆ సమాలోచనలను అడ్డగిస్తున్న యుద్ధ ఖైదీల సమస్య నైతికము, రాజకీయము అయింది. ఇందువల్ల దీన్ని గూర్చి సమితిలో చర్చజరగవలసిందే నని అమెరికా భావిస్తున్నది అని ఆయన అన్నారు. ... ఈ సమస్యను ... అమెరికా సమితి సభ్యులతో చర్చిస్తుందన్న హామీనిగూడా ఒకదాన్ని ఎర్నెస్ట్‌గ్రాస్ ఇచ్చారు.

"మళ్లీ దాడిచేస్తే శత్రువు సర్వనాశనం తథ్యం"

పాకిస్థాన్ దండయాత్రా సన్నాహాలపై కాశ్మీరీల వ్యాఖ్య

శ్రీనగర్, సెప్టెంబరు 2: కాశ్మీరు లోయపై సరిహద్దు కొండజాతులవారు దండయాత్ర చేసే ఉపద్రవ మేర్పడి వున్నదనీ ఈ వివరాలు పాకిస్థాన్ ఉన్నతాధికారుల ద్వారానూ పాక్ సైనిక కార్యస్థానం ద్వారానూ తెలియవచ్చినవని చెప్తూ అమెరికన్ పత్రికలు ప్రకటించిన ఈ వార్తలు కాశ్మీరు లోయ ప్రజలకు ఎట్టి ఆందోళనా కలిగించలేదు. ఈ వార్తలను వారు నిబ్బరంగా స్వీకరించారు.

దండయాత్రకై ఆజాద్ కాశ్మీరువారు కొండజాతులవారు వేగిర పడుతున్నారని పాకిస్థాను పత్రికలు రేడియో, చాలా మాసాలుగా ప్రకటిస్తున్నవని, సభలలోను, సమావేశాల్లోనూ యిట్టి ప్రకటనలు జరుగుతున్నవని, ఇట్టి ప్రకటనలకు కాశ్మీరు ప్రజలు బెదరలేదని అధికార వర్గాలవారు అంటున్నారు.

షేక్ అబ్దుల్లా ప్రకటన

పి. టి. ఐ. వారితో ప్రస్తావిస్తూ కాశ్మీరు ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా ఇలా అన్నారు: "ఇట్టి బెదిరింపులు అనేక సంవత్సరాలుగా జరుగుతున్నాయి. ఇవి మామూలైపోయాయి. కాశ్మీరుపై దండయాత్ర చేసేవారు నాశమవుతారు. గత శతాబ్దాలలో కాశ్మీరు అనేక దండయాత్రలకు గురి అయింది. కాని ఈనాడు కాశ్మీరు ప్రజలు ప్రబుద్ధులైనారు. దేశంలో ప్రవేశించి కొల్లగొట్ట ప్రయత్నించే వారు నాశనమవుతారు. భారత సైన్యం వారిని నాశనం చేస్తుంది. బెదిరింపుల పరంపరలో ఒక్కటయిన ప్రస్తుత బెదిరింపు మాకు భయం కలిగించడం లేదు. సైనిక దళాలు రావడం సాధ్యం కాదు. ఎందుకనగా వస్తే అవి నాశనమవుతవి. నిర్మాణ కార్యక్రమంలో నిమగ్నులమై వున్న మాకు సరిహద్దు కావలిసుండే వస్తున్న బెదిరింపులను గూర్చి కేవలం కాగితం మీద వున్న బెదిరింపులను గూర్చి ఆలోచించే వ్యవధి లేదు."

ఈ బెదిరింపులు మామూలై పోవడం వల్ల కాశ్మీరు ప్రజలు వాటికి ఎట్టి

విలువ యివ్వడం లేదని ఉపముఖ్యమంత్రి బక్షి గులామ్ మహమ్మద్ అన్నారు. ఈబెదిరింపులకు రెండు కారణాలు వున్నాయి. (1) కాశ్మీరు స్థిమిత పడింది. ప్రజలు తమ మామూలు పనులు చేసుకుంటున్నారు. దేశంలో భద్రత యేర్పడింది. ఇందువల్ల కార్పణ్యంతో పాకిస్థాను ఈ విధంగా బెద

(2-వ పేజీ చూడుడు)

బందరు స్పెషల్ జైలు మూసివేత

విజయవాడ సబ్‌జైలు ఖైదీలకు యిబ్బంది

విజయవాడ, సెప్టెంబరు 1: బందరులోని ప్రత్యేక ఖైదును (స్పెషల్ జైలు) ఈరోజునుండి మూసివేయాలని ప్రభుత్వంనుండి ఉత్తర్వులు వచ్చినవి.

యింతవరకు దినం విడిచి దినం సుమారు 50 మంది ఖైదీలను విజయవాడ సబ్ జైలునుండి బందరు జైలుకు మారుస్తూ ఉండే వారట. కాని బందరు జైలును మూసివేసిన కారణంగా యిక్కడినుండి ఖైదీలను పంపించుటకు వీలు కలుగుట లేదుట. అందువలన స్థానిక సబ్ జైలులో మామూలుగా ఉంచవలసిన సంఖ్యకంటె సుమారు 100 మంది ఖైదీలు ఎక్కువగా నున్నట్లు తెలుస్తున్నది.

బందరు జైలును మూసివేయుటకు ముందుగా స్థానిక సబ్ జైలును అభివృద్ధి చేయాలనీ, కనీసం 5 గదలు ఎక్కువ కట్టించాలనీ మొదట్లో అనుకున్నారుట. కాని బందరుజైలు మూసివేయటం సంభవించిందిగాని, విజయవాడ సబ్ జైలు అభివృద్ధి చేయడం జరగలేదు. యింతవరకు ప్లానుకున్నట్లు గూడ లేదు.

గంటల పంచాంగం

నందన సంవత్సర భాద్రపద శు॥ పూర్ణిమ
1952 సం॥ సెప్టెంబరు 4 గురువారం
శు॥ పూర్ణిమ ప 8-50 శ్ర ...

ఆంధ్రపత్రిక

నందన సం॥ భాద్రపద శు॥ పూర్ణిమ
గురువారం

ఈజిప్టు - సుడాన్ రాజు

సుడాన్ భవిష్యత్తును సుడాన్ ప్రజలే నిర్ణయించుకోవాలని భారత ప్రభుత్వం ...

... గుర్తింపనందువల్ల బ్రిటిష్ ప్రభుత్వ హక్కు ధృవపడగల అవకాశమూ లేదు. ఈజిప్టు, బ్రిటన్ కూడా సుడాన్ భవిష్యత్తు సుడాన్ ప్రజాభిమతాన్ని అనుసరించే నిర్ధారణ కావాలని స్పష్టం చేసినవి. అయితే ఈజిప్టుతో తమ దేశం ఎలాంటి సంబంధాలను ఏర్పరచుకోవాలి అనే విషయంలో సుడాన్ జాతీయ నాయకులలో ఏకాభిప్రాయం లేదు. జనవాక్య నిర్ధారణ ద్వారా సుడాన్ భవిష్యత్తు నిర్ణయమయ్యేవరకూ, ఈజిప్టు రాజును సుడానుకు కూడా రాజుగా పరిగణించడం కంటే ఇతర దేశాలు చేయవలసిందేమీ లేదు.

బ్రిటిష్ ప్రభుత్వం వీలైనంత శీఘ్రంగా సుడాన్‌లో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన ప్రజాభిప్రాయ సేకరణను జరపించడం అవసరం. ఈ సమస్య పరిష్కారమైతే ఈ సందిగ్ధ వస్థ అందరికీ తృప్తికరంగా వుండేవిధాన తొలగిపోతుంది.

స్టెర్లింగ్ ప్రాంత డాలరు నిల్వలు

ఆగస్టునెలలో కొంత అభివృద్ధి

లండన్, సెప్టెంబరు 2: స్టెర్లింగు ప్రాంతం బంగారం, డాలరు నిల్వలు ఆగస్టునెలలో బాగా పెరిగినట్లు బ్రిటిష్ ఖజానాశాఖవారు ప్రకటించారు. జరిగిన 12 నెలల్లోను ఈ ఆగస్టు నెలలో తప్ప తక్కిన అన్ని నెలల్లోను ఇవి హెచ్చుగానే వున్నాయి.

అమెరికా ఇచ్చిన రక్షణ సహాయాన్ని జమవేయకుండా లెక్కలు తేలిస్తే, ఈనిల్వల్లో 50 లక్షల డాలర్ల మిగులు కన్పిస్తున్నది. జూలైలో లెక్కలు కట్టినప్పుడు ఈనిల్వలు 1660 లక్షల డాలర్లు లోటుగా వున్నాయి. ఇప్పుడు తేలిన ఈ 50 లక్షల డాలర్ల మిగులుకు రక్షణ కార్యకలాపాల నిమిత్తము అమెరికా ఇచ్చిన 450 లక్షల డాలర్లనుకలిపితే, ఈనిల్వలు ప్రస్తుతం 500 లక్షల డాలర్లుగా వున్నట్లు తేలుతున్నది.

ప్రస్తుతానికి ఈ ఆగస్టు వరకు లెక్కలు బాగా నేవున్నా, ముందు ముందు ఈవ్యవహారం ఎట్లా వుంటుందన్నదే ఇప్పుడు సమస్యగా వుంది. ముందుముందు బ్రిటన్ 1946 లో అమెరికావద్ద తీసుకున్న అప్పును చెల్లించవలసిన అవసరం కల్గుతున్నది. ఇది పెట్టుబడి ఖర్చులు, విదేశాలతో చేసుకున్న ఏర్పాట్లు ఇంకా ఎన్నో వున్నాయి. అందువల్ల ఈనిల్వల్లో వట్టి జమ, ఖర్చు, సరిపోతేచాలదు, ముందు గూడా మిగులు కన్పిస్తూవుండాలి.

యుద్ధ ఖైదీలపై సమితి ప్రతినిధుల చర్చలు

కమ్యూనిస్టు ప్రతినిధి ఆక్షేపణ

టోక్యో, సెప్టెంబరు 2: ఈ త్రైవ ...

మున్సిపల్ ఎన్నికలు

కార్మిక తగాదాల పరిష్కారానికి సులభమైన మార్గాన్వేషణ

అంతర్జాతీయ కార్మిక సంస్థ నిపుణులు పరిశీలింపనున్నట్లు కేంద్రమంత్రి ప్రకటన

మదరాసు, సెప్టెంబరు 2: "కార్మిక తగాదాల పరిష్కారానికి సులభమైన మార్గాన్ని అన్వేషించేందుకు జెనీవా అంతర్జాతీయ కార్మిక వ్యవస్థనుంచి ప్రవీణులుకొందరు రాబోతున్నారని వారు దేశంలోని ముఖ్యనగరాలను చూచి కార్మిక తగాదాల పరిష్కారమును సులభంచేయుట గురించి ఆలోచించగలరనీ కేంద్రప్రభుత్వ కార్మికమంత్రి శ్రీ వి. వి. గిరి ప్రకటించారు.

శ్రీ గిరి ఇవ్వాళ సాయంత్రం దక్షిణ భారత వాణిజ్యమండలివారి సన్మాన సభలో మాట్లాడుతూ ఇంకా యిట్లా అన్నారు:

"ప్లానింగ్ కమిషన్ కార్మికులు, యజమానుల వాదనలను విని స్పందించి ... ముఖ్య విషయాలలో ఒక నిర్ణయానికి వచ్చారు. కాని ఆ నిర్ణయాలు అమలు జరిగేముందు ప్రవీణుల అభిప్రాయం తెలుసుకోనుట మంచిదని తలచి ఇండియా ప్రభుత్వం అంతర్జాతీయ కార్మిక వ్యవస్థ ప్రవీణుల సలహా కోరింది. ఆ ప్రవీణులు మదరాసు, బొంబాయి, కలకత్తాలాంటి ముఖ్యమైన నగరాలకు వచ్చి కార్మికులు, యజమానులు, వర్తకుల అభిప్రాయాలను తెలుసుకుంటారు. కార్మిక సంబంధాలను గురించి తెలుసుకొనుటకు పర్యటన చేస్తున్నారు. తొందరపడి ఏదో ఒక చట్టం చేయటం నా అభిమతం కాదు. పార్లమెంటులో ప్రతిపాదించిన కార్మిక బిల్లులు ఉపసంహరించుకోబడ్డాయి. కార్మిక సంబంధాల బిల్లును సమగ్ర పరిశీలనానంతరం ప్రవేశపెడతామని హామీ ఇచ్చాం. ఇండియా ప్రభుత్వం ఒక ప్రశ్నావళిని జారీచేసింది. ... అక్టోబరు 8, 9, 10 తేదీల నైనిటాలులో త్రైపక్షిక సమావేశం జరుపదలచాం. రాష్ట్ర కార్మికమంత్రుల అభిప్రాయములు తెలుసుకున్న పిదప ప్రజాభిప్రాయం నిమిత్తం బిల్లు ప్రకటించబడుతుంది. అప్పుడుగాని ఈ బిల్లులు పార్లమెంటులో ప్రతిపాదించబడవు. ఈ విషయాల్లో వీలైనంత ఏకాభిప్రాయమును సాధించుటకు ప్రయత్నిస్తున్నాను. కార్మిక తగాదాల పరిష్కారమునకు కోర్టులకు వెళ్లినందున స్పర్థలు ఎక్కువ అవుతాయనే నా అభిప్రాయము. పరిశ్రమలలో వారిలోవారే తగాదాలను పరిష్కరించుకొనుటకు ఏర్పాటు చూడాలి. వ్యక్తి స్వాతంత్ర్యమును సంకుచితమొనర్చి ప్రభుత్వ నియంతృత్వం కోరేవారు వున్నారు. అట్టివారికి ఈదేశము ఎడల ఏమాత్రము మమకారం లేదు. నియంతృత్వం కావాలో, ప్రజాస్వామ్యం కావాలో తేల్చుకోవాలి. ... జనసామాన్యము పారిశ్రామికులు బాగు పడాలని నా ఆశ అని అన్నారు.

హోటల్ పరిశ్రమను ప్రత్యేకంగ చూడాలని శ్రీ వి. రామస్వామి అయ్యర్ సూచించగ ఈ విషయమై రాష్ట్ర ముఖ్య మంత్రితో విన్నవించుకోవలసిన విషయం అని గిరిగారు అన్నారు.

షాపు సమాస్థల చట్టము కూడ స్థానిక ప్రభుత్వమునకు సంబంధించిన విషయమని చెప్పుతూ ఈవిషయాన్ని అఖిల భారతం నిర్ణయం చేయుట గురించి చర్చిస్తున్నామని గిరి గారు అన్నారు.

శ్రీ సమ్మర్‌శ్వార్ వందనము అర్పించారు.

షాపు పనివారల చట్టం

కేంద్ర కార్మిక మంత్రి అభిప్రాయం

మదరాసు, సెప్టెంబరు 2: యూనియన్ ప్రభుత్వ కార్మికమంత్రి శ్రీ గిరిగారు షాపు అసిస్టెంట్ల చట్టం అన్ని రాష్ట్రాలకు సమానంగా వర్తించే కేంద్ర శాసనంగా చేయవలెనంటారు ...

ఈ విషయమై ప్రజాభిప్రాయం ...

దారిద్ర్యం, నిరక్షరాస్యతల నిర్మూలన

కాంగ్రెసు కార్యవిధాన లక్ష్యం: స్వామీ రామానంద వివరణ

వరంగల్లు, సెప్టెంబరు 2: ప్రజలలో పాతుకొనిపోయిన దారిద్ర్యాన్ని, నిరక్షరాస్యతను నిర్మూలించడానికి కాంగ్రెసు ప్రభుత్వం కంకణం కట్టుకొన్నదని స్వామీ రామానంద తీర్థ గారు అనుమకొండ, వరంగల్లు పేట నియోజకవర్గాలలో జరిగిన పలు సభలలో ఉద్ఘాటించారు. సాంఘిక, సాంస్కృతిక, ఆర్థిక రంగాలలో సామాన్య వ్యక్తి యొక్క అంతస్తును సాధ్యమైనంత పెంచడానికి కావలసిన ప్రయత్నాలు జరుగుతున్నవని ఆయన చెప్పారు. సహకార నాయకత్వంలో గట్టి నమ్మకం పెట్టుకోమ్మని ప్రజలను కోరారు. ప్రస్తుతం ప్రజల ఎదుర్కొనియున్న పలు సమస్యలు ఆయనదృష్టికి వస్తే అనతికాలంలో పరిష్కారం కాగలవని చెప్పారు.

"ప్రజల ఆర్థిక స్థితిగతులను బాగు చేయుటకు ప్రభుత్వం ఎన్నో శాసనాలు చేసింది. ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టింది. ఇంకొక పెద్దభూమి సంస్కరణలు ఈలపెట్టి చాలామార్పులు తెచ్చింది. ఇంకా ఎన్నో సదుపాయాలకు మార్గం ఏర్పరచింది. ... ప్రజల మేలుకై చేసిన ప్రణాళికలు ఆచరణకు పెట్టింది. ప్రజలు మనస్ఫూర్తిగా సహకరిస్తే అవి అవలీలగా జయప్రదమవుతాయి.

... అని స్వామీజీ ఉద్బోధించారు. ... కాంగ్రెసుకే వోట్లివ్వమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

విద్యాబోధనా భాషలు

హైదరాబాద్ ప్రధమకార్యదర్శి సూచనలు

హైదరాబాదు, సెప్టెంబరు 2: "విశ్వవిద్యాలయపు చదువులవిశేషాలకాని ... భాషలుగా ... భారతీయ భాషలు ఉన్నతోన్నతస్థితికి అందుకోవాలి" అని హైదరాబాదు విద్యాశాఖ కార్యదర్శి యమ్. యన్. గుప్తగారు నేడు శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయ స్వర్ణోత్సవాల సందర్భంగా జరిగిన సాహిత్యసభకు ప్రారంభోత్సవం జరుపుతూ చెప్పారు.

ఈ స్వర్ణోత్సవాల మూడురోజుల కార్యక్రమంలో నేను రెండవరోజు. ఈ నాటి సాహిత్యసభకు పట్టికొండ ... అధ్యక్షత వహించారు.

...

సలహాదార్ల పాలనను అంతంచేయాలి

నేపాలు రాజుకు కాంగ్రెస్ మహాసమితి విజ్ఞప్తి

ఖాట్మండూ, సెప్టెంబరు 2: సలహాదార్లతో పరిపాలనను సాగించే వ్యవస్థను అంతంచేసి నూతన మంత్రివర్గం ఏర్పరచాల్సిందని కాంగ్రెసుకు ఆహ్వానం పంపండి. అని నేపాలీ కాంగ్రెసు మహాసమితి వారు నేడు రాజా త్రిభువన వీరవిక్రమునిని ప్రార్థించారు. కాంగ్రెసు కార్యవర్గంవారి వైఖరిపై మహాసమితి అధ్యక్షత సంఖ్యాకమైన వోట్లతో నిర్ణయం చేయడంవల్ల సలహాదార్ల పాలనను అంతం చేయడంలో రాజుగారికి యేమైనా కష్టమూ వుండదని అంటున్నారు.

తూర్పు గోదావరిజిల్లా మెట్ట తాలూకాలలో విషమ పరిస్థితి

2 లక్షల రూ.లు మంజూరు చేయించాల్సిందని ప్రభుత్వానికి జిల్లా బోర్డు విజ్ఞప్తి

రాజమండ్రి, సెప్టెంబరు 2: తూర్పు గోదావరి జిల్లాబోర్డు సమావేశం 26 వ తేదీన కాకినాడలో, జిల్లాబోర్డు ... శ్రీ మారిశ నరసన్నగారి అధ్యక్షతన జరిగినప్పుడు ... సమావేశములో, ... మెట్ట తాలూకాలలో వర్షములు లేనందువల్ల ... ప్రజలకు పనులు కల్పించే నిమిత్తం ... రు 200000/- మంజూరు చేసి, ... యివ్వవలసినదిగా ప్రభుత్వమునకు విజ్ఞప్తి తీర్మానించారు.

జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ మారిశ నరసన్నగారి ప్రకటన

... రాజమండ్రి తాలూకాలో రాజానగరం ... పెద్దాపురం తాలూకాలో రంగంపేట - జగ్గంపేట - ప్రత్తిపాడు ...

... యిచ్చారు అని శ్రీనరసన్న గారు చెప్పారు. రాజమండ్రి పెద్దాపురం తుని తాలూకాలలో యుద్ధానంతర నిర్మాణ కార్యక్రమముల పట్టికలో చేర్చిన పనులు ప్రారంభం చేయుటకుగాను 1 లక్ష రూపాయలు జిల్లా బోర్డు మంజూరు చేసిందన్నారు.

ఒంగోలుకళాశాలప్రారంభోత్సవం

విద్యామంత్రి ప్రభృతుల ప్రసంగాలు: శ్రీ రామశర్మగారి వదాన్యత ప్రశంస

ఒంగోలు, సెప్టెంబరు 1: ఈ వూరిలో స్థాపించిన చిన్నకుల శ్రీరామశర్మ కళాశాల ప్రారంభోత్సవం నిన్న సాయంత్రం జరిగింది. విద్యాశాఖ మంత్రి డాక్టర్ మల్లవరపు వెంకట కృష్ణారావుగారు అధ్యక్షత వహించారు. న్యాయమూర్తి ప్రతిపాటి సత్యనారాయణరావుగారు ప్రారంభోత్సవం జరిపారు. బెజవాడ గోపాలరెడ్డిగారు స్నాతకోపన్యాసం చేశారు.

కళాశాల కమిటీ అధ్యక్షుడు ...

విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

ముల్కీ ఆందోళనలో నిన్నటి సంఘటన

హైదరాబాదు, సెప్టెంబరు 3: హైకోర్టుకు చేరివట్టుగా ఉన్న సిటీ కళాశాలవద్ద ముల్కీ ఆందోళన ...

... బాష్ప వాయువు ఘాటుకు తట్టుకోలేక హైదరాబాదు హైకోర్టు డివిజన్ బెంచి ఇవాళ కొంతకాలం పనిపాటులు కట్టిపెట్టవలసివచ్చింది.

అప్పటికీ చెదరిపోక తమమీదరాళ్లు రువ్వడానికి పూనుకొన్న విద్యార్థుల మీద పోలీసులు మెల్లిగా బెత్తం ప్రయోగించడం చేశారు.

పర్షియా సమస్య

[1 వ పేజీ తరువాయి]

... అమెరికా ప్రభుత్వం ఈ వివాదలో మధ్యవర్తిగా తానుకూడా దూరాలని చూస్తోంది. కోటిడాలర్ల కాకపోయినా అనేక వేలకోట్ల డాలర్లసొమ్ము నష్టపోవటం మాకు ఇష్టంలేదు. మా దగ్గర నిలవవున్న పెట్రోలును తక్కువధరలకు కొనివేయాలని ఆంగ్లో ఇరానియన్ ఆయిల్ కంపెనీ ప్రయత్నించటము, ఆ ప్రయత్నంలో అమెరికా ప్రభుత్వం మధ్యవర్తిత్వం పేరుతో కంపెనీనే బలపరచటం ఇవి రెండూ అనివార్యంగా జరిగితీరుతాయి. ముందు నష్టపరిహారం విషయంలో హేగ్ కోర్టు తీర్పుకు బద్ధులమైవుండాలనటంకూడా మాకు సమ్మతంకాదు.

ఇంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీ పెర్షియాలో వదిలిపోయిన ఆస్తికిగాను ఉచిత పరిహారం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగానే వుందని, ఈపరిహారం ఎంత అనేది ముఖాముఖి సంప్రదింపుల ద్వారానో అట్టి సంప్రదింపులు విఫలమైతే పెర్షియా కోర్టులద్వారానో తేల్చుకోవలసి వుంటుందనీ, ఇక్కడివారు వాదిస్తున్నారు. ఈఅన్ని మార్గాలు విఫలమైతే అప్పుడు హేగ్ కోర్టువిషయం ఆలోచించవచ్చునని వారు అంటున్నారు.

అదీకాక, ఈ పరిష్కారాన్ని నిర్ణయించేటప్పుడు, ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీ పెర్షియా ప్రభుత్వానికి ఇవ్వవలసిన 46 మిలియన్ పౌన్లు బాకీ, ...

పాకిస్తాన్ సన్నాహాలు

కాశ్మీరీల వ్యాఖ్య

(1 వ పేజీ తరువాయి)

రిస్తున్నది. (2) కాశ్మీరు కోసం వచ్చిన ... ఆటంకాలను ... కాశ్మీరుకు ...

జినీవా సంప్రతింపులు

పరిస్థితిలో మార్పులేదు

జనీవా, సెప్టెంబరు 2: పాకిస్తాన్ భారతదేశ ప్రతినిధులు నేటి సాయంకాలము 4 గంటలకు తిలవని టిలంపుగా సమావేశమై కాశ్మీరు నిస్సైనీకరణం విషయమై చర్చలు జరిపారు. సంభాషణలు 50 నిమిషములపాటు జరిగాయి. ... సంభాషణలు జరుపుతున్నారు. ఒక వారం క్రిందట ఈ సమావేశం ప్రారంభమైంది, అప్పుడు నుండి ఉభయపక్షాల వారు కలిసి చర్చలు జరిపిన సభలు మూడు మాత్రం జరిగాయి. నిస్సైనీకరణం పూర్తిగా జనవాక్య స్వీకరణం ప్రారంభించే సమయమున యుద్ధ విరామరేఖకు ఉభయపక్షాల ఎంతమంది సైనికులు వుండాలి? ఏ రకపు సైనికులు వుండాలి? అనే విషయమై యేర్పడిన ప్రతిష్టంభనం యింకా తొలగలేదు. నేటిసభలో శ్రీ గోపాలస్వామి అయ్యంగారు కాక భారతదేశ పక్షమున రక్షణ శాఖ సంయుక్త కార్యదర్శి శంకర్ కాశ్మీరు డిప్యూటి హోంమంత్రి శ్రీ ... ధార్, సైనిక సలహాదారు మేజర్ ... తిమ్మయ్య ప్రధాన సమాచారశాఖాధికారి శ్రీ బి ఎన్ శర్మగారలు పాల్గొన్నారు.

ఉభయపక్షాల వారితో కూడిన సభ రేపు జరిగే అవకాశం లేదు. కాని ఉభయపక్షాల నాయకులూ డా॥ గ్రాహాంను విడివిడిగా కలుసుకొని మాట్లాడుతారు. సమితి ఎలభిదుల జనీవా సంఘంవారు చేసిన విందులో నేడు గ్రాహాం శ్రీ గోపాల స్వామి సర్ మహమ్మద్ జఫ్రుల్లా గారలు పాల్గొన్నారు.

ఈజిప్టురాజు పరిగణన

(1 వ పేజీ తరువాయి)

ఈజిప్టులో భారత రాయబారిగా నియమింపబడినారు. వీరు సెప్టెంబరు 4 వ కైరో జర్తారు.

శ్రీ బి. ఆర్ సేన్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3 1951 నవంబరు నుంచి అమెరికా మెక్సికోలలో భారతీయ రాయబారిగా వ్యవహరిస్తున్న శ్రీ బి. ఆర్ సేన్ ఇటలీ యుగోస్లావియాలకు రాయబారిగా నియమింపబడ్డారు.

అమెరికాలో కొత్తగా భారతీయ రాయబారిగా నియమింపబడిన శ్రీ జి. ఎల్. మెహతా బొంబాయినుంచి ఈవేళ విమానంమీద అమెరికాకు బయలుదేరారు.

మెహతాగారు లండన్‌లో దిగి అక్కడ ఒక వారంరోజులుండి, తరవాత అమెరికా వస్తారు.

డా॥ ఎమ్. ఎ. రాఫ్

రంగూన్, సెప్టెంబరు 1: జపానులో భారతీయ రాయబారిగా నియమించబడిన డా॥ ఎమ్. ఎ. రాఫ్ ఈవేళ ఇక్కడనుంచి టోకియోకు బయలుదేరారు. ఆయన ఇదివరదాకా బర్మాలో రాయబారిగా పనిచేస్తూ వుండేవారు.

శ్రీ పార్థసారధి దేవాలయం

పై దేవాలయంలో శ్రీ పార్థసారధి స్వామి పవిత్రోత్సవం సోమవారం ... తేదీని జరుగుతుంది. రాత్రి 11-45 గంటలకు పూర్ణాహుతి

శ్రీ ... కొటేశ్వర రావు ...

ఘాంఘా మహాస్థుదీయ సఖ్యత

గవర్నరు పత్రికా ఉద్బోధ

[illegible]

బొంబాయి అమ్మకం పన్ను చట్టం

అధ్యక్షుని సమ్మతికి ఆలస్యం - కావచ్చు

[illegible]

బొంబాయిలో తైల శుద్ధి కర్మాగారం

[illegible]

50 వేల రూ.ల బట్టల పెట్టె పోలీసుల వశం

[illegible]

పుదుచ్చేరి పోలీసుల అపచారం

యూనియను పోలీసు ఇన్‌స్పెక్టర్ నిర్బంధం

[illegible]

కేంద్ర రవాణా సంఘం

మోటారు బండ్లపై పన్నుల పరిశీలన

[illegible]

అధికాహారోత్పత్తి

వ్యవసాయ శాఖామంత్రి అభిప్రాయం

[illegible]

కార్పొరేషను ఎన్నికలు

పోటీలేక యిద్దరి ఎన్నిక

[illegible]

వియట్నాం సమస్యలు

బావ్‌దాయ్‌తో ఫ్రెంచి అధ్యక్షుని చర్చలు

[illegible]

హాలెండులో మంత్రివర్గం ఏర్పాటు

[illegible]

అమెరికాలో మెకార్తీ పక్షం

[illegible]

అమెరికాలో తుపాను బీభత్సము

[illegible]

వాట్సుడాం ఒడంబడిక - రష్యా వ్యాఖ్యానం

[illegible]

మిత్ర రాజ్యాలకు బ్రిటిష్ ఆయుధాల సప్లయి

[illegible]

రాయదుర్గం తాలూకాలో పంటలు, పనులు లేక గ్రామాలనుంచి ప్రజల వలస

క్షామప్రాంతాల్లో స్థానికస్వపరిపాలన శాఖమంత్రి పర్యటన

(స్వకీయ విలేఖరి)

రాయదుర్గం, సెప్టెంబరు 1: ఈ తాలూకా పరిస్థితులు ప్రమాదకరంగా వున్నవనీ, ప్రజలు బహు దీనావస్థలో వున్నారనీ స్థానిక స్వపరిపాలన మంత్రి నాయుడింటి కేంకర రెడ్డిగారు నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తు అన్నారు.

[illegible]

అనంతపురంజిల్లాలో క్షామ పరిస్థితులు

జిల్లాకలెక్టరుకు రైతు కూలీల విజ్ఞాపన

[illegible]

చైనా అభివృద్ధికి రష్యా సహాయం

అధ్యక్షుడు మావ్ కృతజ్ఞత

[illegible]

గ్రేన్ మర్కెట్లపై ప్రతికూలాందోళన

హైదరాబాద్ ముఖ్యమంత్రి తీవ్ర నిరసన

హైదరాబాదు, సెప్టెంబరు 1: [illegible]

హైదరాబాదు కౌలు దారీ ఆర్డినెన్సు

దేశపాండే విమర్శ

[illegible]

గంగానదిలో పడవ ప్రమాదం

80 మంది మరణం

[illegible]

రేడియో

శుక్రవారం, సెప్టెంబరు 5వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 మద్రాసు (ఎ) వలె 7-30 మద్రాసు వలె 8 ఆంగ్లమున వార్తలు.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 మద్రాసు (ఎ) వలె. 1-30 మద్రాసు (ఎ) వలె. 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2 మద్రాసు (ఓ) వలె 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

సా॥ 5-30 ... 6-10 స్థానిక ప్రకటనలు ... 6-20 గీత జరి (కి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సంగీత ... 7-45 పుస్తక పంచయం 8 విశ్వరూప సందర్శనము 9 ఆంగ్లమున వార్తలు, 9-15 గానకుపు (కి).

[illegible]

ఘనసార చందిని

[illegible]

ప్రకటన

[illegible] బళ్ళారి, కడప, కర్నూలు, నెల్లూరు, అనంతపురం, కృష్ణా జిల్లాలలో [illegible] ప్రతినిధులుగా పని చేయుటకు, [illegible] వ్యాపారములు చేయుటకు [illegible] వ్యాపారస్థులు కోరుచున్నది. [illegible] వ్యాపార దృష్టిలో [illegible] విచారించవలెను.

పోస్టు బాక్సు నెం. 76, మద్రాసు-1.

1953 ...

[illegible]

ఎసేటు అమ్మకము

[illegible]

దేశం స్వయంపోషకం కావాలి

అందుకు అందరూ కృషి చేయాలని గిరిగారి ఉద్బోధ

మద్రాసు, సెప్టెంబరు 3: "స్వరాజ్యం వస్తే మన దేశం సర్వ సంపదలతో తులతూగుతుందని చెప్పాము. స్వరాజ్యం రావడంతో మనపని తీరిపోయిందనే భావం చాలమందిలో కలిపిస్తోంది. దేశాన్ని స్వయం పోషకం చేసి సర్వతోముఖంగా విలసిల్లడానికి యువతీ యువకులంతా కృషి చెయ్యాలి" అని భారత ప్రభుత్వ కార్మిక శాఖామంత్రులు వరాహగిరి వెంకటగిరి నేడు "లంచన్ క్లబ్బు" వారి "విల్లింగ్డన్"లో ఇచ్చిన విందులో పాల్గొంటూ చెప్పారు. శ్రీమతి క్లబ్బువారి స్వాగతం ఇచ్చారు.

శ్రీ గిరిగారు ఇల్లా అన్నారు: "మన పని ఇప్పుడే ప్రారంభమైంది. ప్రజలకు కడుపు నిండా తిండిలేదు. ప్రతివారికి తిండి, గుడ్డ, ఇల్లూ ఉండేట్టు చూపటం మన అందరి విధిని. అది సాధించినప్పుడే ఇప్పుడు వచ్చిన స్వరాజ్యం సార్థకంఅవుతుంది. అందుకనే పంచవర్ష ప్రణాళిక వేసుకొని మనం పని చేస్తున్నాము. లక్షలాది కర్షకుల సమస్య కార్మికుల సమస్య లేకపోతే మనందేశం ఈపాటికి ఎంతో పురోగమించేది. సమాజ వికాశ కేంద్రాలవల్ల దేశాన్ని స్వయం పోషకం చెయ్యదలిచాము. వీటిలో పనిచేసిన వారికి డిగ్రీ ఇవ్వాలనే నిబంధన ఉండాలి. మనకుండే పరిమితులకు లోబడి దేశాన్ని స్వయం పోషకం చెయ్యడానికి యత్నిస్తున్నాము."

"మన విదేశాంగ విధానం గూడా పండిత నెహ్రూ సవ్యసాచిత్వంతో స్తుత్యంగా నిర్వహిస్తున్నాము. మనకు ఒక దేశాన్ని ఆక్రమించాలనే ఆశలేదు. సత్యాహింసలే మనకు మార్గదర్శకాలు. భారతదేశ ఆదర్శాలను నాయకత్వాన్ని స్వీకరించి వ్యవహరించిన నాడే ఐక్యరాజ్య సమితి ప్రయోజనకారి కాగలదు."

శ్రీమతి కృష్ణమూర్తి అభివందనాలతో సభ ముగిసింది.

కార్మిక, పారిశ్రామిక సమస్యల పరిష్కారం

గిరిగారి సూచనలు

కోయంబత్తూరు, ఆగస్టు 31: యజమానుల ప్రతినిధులనూ, పనివారి ప్రతినిధులనూ జాయింటుగా సమావేశపరచి కొ[illegible] ఒకరి కష్టసుఖాలు ఒకరు [illegible]ంచి, ఉభయులకూ అంగీకార[illegible] ఒక ఒడంబడికకు వారు వచ్చే[illegible]సేయగల నేర్పుగలిగి, న్యాయ[illegible]మంచి నడవడీ, తెలివితేటలూ [illegible]కలిగిన 12 మంది, లేదా 20 [illegible] ఒక సమాధాన సంఘాన్ని ఏర్పరుపగోరుతున్నట్లు యూనియన్ కార్మికమంత్రి గిరిగారు ఇవాళ ఇక్కడ ఒక కాంగ్రెసు కార్యకర్తలు కార్మికుల సభలో ప్రసంగిస్తూ చెప్పారు. "ఆసంఘం అంతగా అవసరమైతే చట్టంద్వారానైనా యజమానులనూ, పనివారినీ ఒక గుడికి తెస్తుంది" అని ఆయన అన్నారు.

పారిశ్రామిక తగాదాలన్నీ ఐచ్ఛిక మధ్యవర్తిత్వంద్వారా తీరడమే తమ అభిమతమనీ, కోర్టులు సామరస్యంగా ఉండదగిన వేసనీ, మరిఎట్టి రాజీపద్ధతీ ఫలించని పరిస్థితుల్లో ఆఖరు యత్నంగా మాత్రమే కోర్టులకు పోదగుననీ, కోర్టులు విద్వేష దృష్టికి దోహదమిచ్చే ఓటు వంటివనీ, అక్కడ సామరస్యం సాధించటం దుర్ఘటమనీ గిరిగారు ఉద్బోధించారు. కార్మికులతో ఏదో ఒప్పందమైన రాజీకి వచ్చి, తిరుమాట అన్నదిన్నట్లు నిలుపుకోవడం సమంజసము ఇల్లు యజమానులకు ఆయన హితవు చెప్పారు.

10 వేల యువకులకు వృత్తివిద్యలో శిక్షణ

శ్రీ వి. వి. గిరిగారి ప్రకటన

[illegible], సెప్టెంబరు 1: వి[illegible] పరిశ్రమలలో పనిచేయడానికి, ఈ పరిశ్రమలను విస్తరింపచడానికి వివిధ వృత్తులలో యువకులకు శిక్షణ ఇవ్వడానికి భారతప్రభుత్వం కేంద్రాలను నడుపుతున్నదని ప్రభుత్వ కార్మికశాఖ మంత్రి శ్రీ వి. వి. గిరిగారు నేడు ఇక్కడ ప్రకటించారు.

[illegible] ఎంప్లాయ్‌మెంటు ఎక్స్చేంజి కార్యాలయాన్ని ప్రారంభిస్తూ శ్రీ గిరిగారు ఇలా అన్నారు: పరిశ్రమలలో పనిచేయగల యువకులను తర్ఫీదు చేయడానికి, పరిశ్రమలను విస్తరించడానికి ఈ శిక్షణం ఇస్తున్నాము. దేశము నలుమూలల వివిధ ఎంప్లాయ్‌మెంటు ఎక్స్చేంజీలు సేకరించిన లెక్కల ఫలితంగా [illegible] లెక్కలు సరిచూసు చేశాము. ఏయే వృత్తులలో [illegible]

రైళ్లలో మొదటితరగతి రద్దు పద్ధతి

రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి వివరణ

మదరాసు సెప్టెంబరు 3: భారత ప్రభుత్వ రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఓ. వి. అళగేసన్ గారు యీవాళ దక్షిణరైల్వే ప్రధాన కార్యాలయంలో పత్రికా ప్రతినిధుల సమావేశంలో ముచ్చటిస్తూ రైళ్లలో మొదటి తరగతి రద్దుపద్ధతి యీ క్రింది కార్యక్రమం అనుసరించి అమలులోకి రాగలదని ప్రకటించారు.

(ఎ) 1952 అక్టోబరు 1 వ తేదీ నుండి చాలా వరకు అన్ని బ్రాంచి లైన్లలో మొదటి తరగతి బదులు రెండవ తరగతులు వేస్తారు.

(బి) ఈసంవత్సరం డిశంబరు 1వ తేదీ నుండి మిగిలిన బ్రాంచి లైన్లలోను మెయిను లైన్లలో కొన్ని పాసెంజరు బండ్లలోను మొదటితరతి బదులు రెండవతరగతి పెట్టెలు వేస్తారు.

(సి) 1953 ఏప్రెల్ 1 వ తేదీ నుండి మెయిళ్ళలోను ముఖ్యమైన ఎక్స్‌ప్రెస్ బండ్లలో మాత్రం మొదటి తరగతి పెట్టెలు ఉంటాయి. తతిమ్మా అన్ని బండ్లలోను రెండవ తరగతి వేయడం అవుతుంది.

(డి) 1953 అక్టోబరు 1 వ తేదినుండి ఇండియన్ రైల్వేలలో అన్ని బండ్లలోను మొదటి తరగతి పూర్తిగా రద్దు అవుతుంది. వాటిబదులు అప్పుడు రెండవతరగతి పెట్టెలు ఉంటాయి. కొన్ని బండ్లలో ప్రత్యేకముగా అవసరమని తోస్తే ఎయిర్ కండిషన్ పెట్టె తగిలిస్తారు. మూడవతరగతికి విశేషంగా ప్రాధాన్యంయివ్వడమే రైల్వేల విధానమై యుంటుంది.

రైల్వే కార్యాలయాల సందర్శనం

మదరాసు, సెప్టెంబరు 1: రైల్వేలు రవాణాల డిప్యూటీమంత్రి శ్రీ ఓ. వి. అలగేషన్ గారు యీవాళ ఉదయం మదరాసులో దక్షిణరైల్వే కేంద్ర ఆఫీసులను దర్శించి జనరలు మేనేజరుతోను యితరశాఖల ఆఫీసర్లతోను రైల్వే పరిపాలనా వ్యవహారాలను గూర్చి చర్చించారు. వారు యివాళ సాయంత్రం మదరాసు పోర్టుట్రస్టుకు వెళ్లి చూస్తారు.

నెల్లూరు క్షయ ఆస్పత్రి ప్రభుత్వ స్వాధీనం

నెల్లూరు, సెప్టెంబరు 1: ఇక్కడి దుర్గమిట్టలో పౌరులు కట్టిన క్షయ ఆస్పత్రిని మొన్న ప్రభుత్వమునకు స్వాధీనం చేయడమైంది. ప్రభుత్వం తరఫున జిల్లా వైద్యాధికారి స్వాధీనం చేసుకొన్నారు. ఈ ఆస్పత్రికి త్వరలో గవర్నరుగారు ప్రారంభోత్సవం చేస్తారని తెలిసింది. (స్వ. వి.)

కర్నూలు జిల్లాలో తాలూకా పట్టణ కాంగ్రెసు సంఘాలు

కర్నూలు, ఆగస్టు 30: కర్నూలు జిల్లా కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ అధ్యక్షులైన శ్రీ డి. వెంకటరత్నంగారు తనకు యివ్వబడిన అధికారం ప్రకారం యీ తాలూకా, పట్టణ కమిటీలను యేర్పాటు చేశారు.

కోయిలకుంట్ల తాలూకా:- శ్రీ ఓబలపు రామసుబ్బారెడ్డి (ప్రెసిడెంటు) శ్రీ బి. అంకిరెడ్డి (కార్యదర్శి) మరి 11 గురు సభ్యులు.

నంద్యాల తాలూకా:- శ్రీనివర్తి వెంకటసుబ్బయ్య (అధ్యక్షుడు) శ్రీ జి. రామిరెడ్డి (కార్యదర్శి) మరి 10 మంది సభ్యులు.

నంద్యాల పట్టణ కాంగ్రెసుకమిటీ: శ్రీ కాడసుబాబు నరసింగరావు (అధ్యక్షుడు) శ్రీ డి. వెంకటరెడ్డి (యం. యల్. సి.) వైసు ప్రెసిడెంటు, శ్రీ గస్తాం సుబ్రహ్మణ్యగుప్త (కార్యదర్శి) మరి 14 గురు సభ్యులు. (స్వ. వి.)

పని అసల్పమే. అయినా ఈ సంస్థను పునర్నిర్మించే ఒక సంఘాన్ని శ్రీ బి. శివరావుగారి అధ్యక్షుతను నెలకొల్ప నిశ్చయించారు.

కార్మిక సంఘాలు

మంత్రి రంగారెడ్డిగారి సూచనలు

[illegible], ఆగస్టు 31: ఏ పారిశ్రామిక సంస్థలోనైనా సరే ఒకటేకాన్నా యెక్కువ ట్రేడ్ యూనియన్లు ఉండడం భావ్యంకాదని ఆంధ్ర స్టేట్ వర్కర్స్ మంత్రి శ్రీ యస్. రంగారెడ్డిగారు యీవాళ ఇక్కడ టి. వి. యస్. కార్మికుల యూనియన్ లోని వార్షికోత్సవాన్ని ప్రారంభించిన సందర్భంలో చెప్పారు. ఒక ఫ్యాక్టరీలో ప్రతి పని యూనియన్లు పెట్టుకొని యుండడం పనివారికి మంచిది కాదన్నారు. కార్మికులు తమ విధులలో తమకున్న బాధ్యతలను పరిష్కారాన్ని గ్రహించవలెననీ, యజమానులు లాభాలు చేసుకొంటూ వుండడం నిజమే అయినా, వారికి లాభాలు లేకపోతే కార్మికుల పరిస్థితి [illegible] అవసరమని రెడ్డిగారు ఉద్బోధించారు.

ఆర్థిక, సాంఘిక స్వాతంత్ర్యం

సాధించవలసి వుందని రాధాకృష్ణన్ ఉద్ఘాటన

మద్రాసు సెప్టెంబరు 3: "స్త్రీలలోటుపాట్లను గూర్చి మనం అనేక అతిశయోక్తులాడుతాము. గాని పురుషుని బాధ్యతలేనిదే ఒక్క కళంకంగూడా స్త్రీకి లేదని వరాహమిహిరుడు అన్నాడు. మన నాగరికతకు సంస్కృతికి స్త్రీలు స్థిరత్వాన్ని కల్గించగల సముదాయం" అని భారత రిపబ్లిక్ ఉపాధ్యక్షులు డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు నిన్న సాయంత్రం అడయారు అవ్వయిహోంవారు యిచ్చిన సన్మానానికి సమాధానంగా చెప్పారు.

మందాకిని కృష్ణమూర్తిగారు స్వాగతపత్రాన్ని సమర్పించారు. డా॥ ముత్తులక్ష్మిరెడ్డి తమ ఆశ్రమంలో జరుగుతున్న కృషిని వివరించారు.

డా॥ రాధాకృష్ణ పండితులు సన్మానానికి ఈ విధంగా సమాధానం ఇచ్చారు. మనం యెంత రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని గూర్చి సంతతమూ ప్రసంగిస్తూ ఉన్నా అనాగుల బాధలు అల్లాగే ఉన్నాయని అనిపిస్తూ ఉంటుంది. పూర్వపు రోజుల్లో స్త్రీలకు, పురుషులకు సమానత్వం ఉండేది. అయితే మన స్వాతంత్ర్యంపోయాక, మన పూర్వపు కట్టుబాట్లు, సంప్రదాయాలు పోయి మనం బానిసలమయ్యాము. ఋగ్వేదము, ఉపనిషత్తుల కాలంనాటికి అసంతిరమూ, మూస్త్రీరసతిర్యాతి ప్రజాహిత జీవనంలో పాల్గొనవిన్వలేదని తెలుస్తుంది. మనకు రాజకీయ స్వాతంత్ర్యం వచ్చినందున ఆర్థిక సాంఘిక స్వాతంత్ర్యం గూడా మనం సాధించాలి.

"మత, లింగ, కులభేదాలు పాటించరాదని మన రాజ్యాంగం చెబుతోంది. రాజ్యాంగంలో నిబంధనలు వ్రాయడం లేదు. అములుపరచడం లేదు. ఆడవాళ్ల లోపాలను గూర్చి మనం అతిశయోక్తులు చెప్పుతుంటాము. పురుషుని భాధ్యతలేనిదే లోపం ఏ స్త్రీకి ఉండదని వరాహ మిహిరుడు అన్నారు. స్త్రీలు మన నాగరికతను నిలబెట్టగలవారు. వారు లేపప్రధానులు. పురుషులు యజ్ఞప్రధానులు. సీతా దేవి అమెను హిమోపేత గుణాలవల్ల స్త్రీలందరికీ ఆదర్శమూర్తి అయినది. తిర్వాత పిల్లలనుగూడా చక్కగా సాకి పెంచాలి. మన మెంత చెప్పినా మనదృష్టే అంతర్ముఖం అయితేగాని మనం ఏమీరానివారమే కాగలము."

శ్రీమతి నల్లముత్తు రామమూర్తి అభివందనాలతో సభ ముగిసినంది.

ఆంధ్ర విద్యార్థి విజ్ఞాన సమితి

చెన్నపురి ఆంధ్ర విద్యార్థి విజ్ఞాన సమితి సర్వసభ్య సమావేశము గత 30 వ తేదీ సాయంత్రం లా కాలేజీలో సమావేశమై నూతన కార్యవర్గమును (1952-53) ఎన్నుకొనెను. శ్రీయ్యమల్లి ఆనంద శాస్త్రిగారు అధ్యక్షత వహించారు. ఈ క్రింది నూత్న కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు శ్రీ రామచంద్రరావు (పచ్చయప్ప), ఉపాధ్యక్షులు: డి. లక్ష్మణరావు (లయోలా), ప్రధాన కార్యదర్శి: కడారు వెంకటేశ్వర్రావ్ (ప్రెసిడెన్సీ), సహాయ కార్యదర్శి: పి. చంద్రశేఖరరెడ్డి (ఆర్ట్సు కాలేజీ), కళా కార్యదర్శి: ఎ. అంజనేయులు (ఇంజనీరింగు), కోశాధికారి: చిరపూరి సూర్యప్రకాశరావు (పటర్సన్ కాలేజీ), స్త్రీ కార్యదర్శి: ఎం. పద్మావతి (స్టెల్లా మేరీస్).

పిదప క్రొత్త కార్యవర్గ సభ్యులు విద్యార్థులందరి సహకారమునూ కోరుతూ ఉపన్యాసాలు చేశారు. శ్రీ ఆనందశాస్త్రి, దేశికా చారిగార్లు వందన సమర్పణలో సభ ముగిసింది.

దక్షిణ ఆఫ్రికా సత్యాగ్రహం

ఈస్ట్‌లండన్, సెప్టెంబరు 2: దక్షిణ ఆఫ్రికాలో జాతి విద్వేష శాసనాలను ధిక్కరించి గతమాసంలో 131 మంది ఆఫ్రికనులుగాని, భారతీయులుగాని ఖైదులకు పోయారు. వీరిలో 66 మంది స్త్రీలు. మేజస్ట్రేట్లు వీరికి జరిమానాలు గూడా సూర్గంతరంగా విధించారు గాని, వారు ఈ జరిమానాలను చెల్లించం అని జైలుకే పోయారు.

ఈ ఈస్ట్ లండన్‌లో, ఇది కేప్ రాష్ట్రంలో వుంది. 101 మంది ఆఫ్రికనులు ప్యాస్ పోర్టులు లేకుండా కర్ఫ్యూ ఉత్తర్వులను భంగించారు. ఈ దక్కరంవల్ల ప్రజలలో అశాంతి కల్గుతున్నదని ప్రభుత్వం వీరిమీద నేరం ఆరోపించింది.

డెర్బానులో 21 మంది ఆఫ్రికనులను, భారతీయులను అరెస్టు చేసి, విచారణకు పెట్టింది. వీరిలో డా॥ నాయకర్ ప్రభృతి అగ్రనాయకత్వం గూడా వున్నారు. రైల్వేస్టేషనులలో శ్వేతజాతీయులకోసం వేర్పరచిన ఏర్పాట్లను ధిక్కరించారు. ఈ డెర్బాన్ నేటాల్ రాష్ట్రంలో వుంది.

ట్రాన్స్‌ కేప్ రాష్ట్రంలో ట్రాన్స్ ఆల్ క్రేడ్‌లో కర్ఫ్యూ ఈ ఉత్తర్వులను ధిక్కరించినందుకుగాను ఒక 9 మంది ఆఫ్రికనులను పట్టుకొని శిక్షించారు. నలెర్యాతి మరో 81 మందిని ఈ [illegible] ధిక్కరించినందుకు [illegible]

Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thamba Chetty Street Madras.

ఖోస్లా కమిటీ సిఫార్సులు

ఆంధ్ర ప్రజలకు వై. ఈశ్వరరెడ్డిగారి విజ్ఞప్తి

కడప, ఆగస్టు 31: "కడప కర్నూలు జిల్లా ప్రజలగోడు ఆలించి, మద్రాసు ప్రభుత్వం నిర్మించ దలచుకొన్న కృష్ణా పెన్నారు ప్రాజెక్టు లాభనష్టాలను పరిశీలించి, ఖోస్లా కమిటీవారు తక్కువ వ్యయంలో ఎక్కువభూమిని సాగులోకి తెచ్చే నందికొండ ప్రాజెక్టును, రాయలసీమ తక్షణావసరాలను తీర్చేందుకు కె. సి. కాల్వ మరమ్మతుకు సిఫార్సు చేసిన విషయం తెలిసి విశాలాంధ్ర సంతోషిస్తుంది. కాని రంగారెడ్డి రాజాజీ ప్రకటనలను బట్టిగాని యిటీవలి దేశ్‌ముఖ్ ప్రకటనను బట్టి గాని మద్రాసు ప్రభుత్వము తన మంకుపట్టు యింకా వదలినట్లు లేదు. ఖోస్లా కమిటీ సిఫార్సులను మద్రాసు ప్రభుత్వం ఆమోదించి అమలు పెట్టుటకు యీరయ్యవరకు, విశాలాంధ్ర ప్రజా అప్రమత్తులై కృషి చేయాలి." అని పార్లమెంటుసభ్యుడు వై. ఈశ్వరరెడ్డిగారు విజ్ఞప్తి చేస్తున్నారు. నీటి వసరుల విషయంలో ప్రభుత్వం రాయలసీమకు చాలా అన్యాయం చేస్తున్నదని చెబుతూ, యీయన తన ప్రకటనలో తెలియజేశారు.

"ముఖ్యంగా రాయలసీమ వాసులు సోదరాంధ్రుల సహకారంతో జాగరూకులై తమ ఆందోళన తీవ్రతరం చేయాలి." అని కోరుతున్నారు.

"మొదట సంకల్పించిన ప్రకారం గాని, ఆ తరువాత కొద్దిగా సవరించిన ప్రకారం గాని, కృష్ణా పెన్నారు అములుజరిగితే, మనకు మిగిలేది సున్నకు సున్న. హల్లికి హల్లి. పైగా, పుట్టినగడ్డనుండి పెకలింపబడి లక్ష 50 వేల రాయలసీమ ప్రజ నెత్తిన చెంగువేసుకొని దేశాలపాలయ్యే ప్రమాదం ఉంది. ఇక తుంగభద్రా ప్రాజెక్టు విషయంలో గూడా ప్రభుత్వం మన స్ఫూర్తిగా పనిచేయడంలేదు. అవకాశమున్నంతగా, అవసరమైనంతగా తుంగభద్రా రిజర్వాయరు నిర్మిస్తే అనంతపురం, బళ్ళారి, కర్నూలుజిల్లాలలో యిప్పటి సాగుదలకంటే ఎక్కువ భూమి సాగవుతుంది. అంతేగాకుండా తుంగభద్ర హైలెవల్ కాలువను పెన్నలో కలపడంవల్ల గండికోట ప్రాజెక్టుకు కావలసినంత నీటినిసరఫరా చేయడానికి అవకాశాలున్నాయి. ఈ విషయాన్ని 1901-3 సం॥ రములోనే ఇరిగేషన్ కమిటీ తెలియజేసింది. అయినా, రాయలసీమ ప్రజల కష్టాలయెడ చీటికి మాటికి సానుభూతి ప్రకటించే మద్రాసు ప్రభుత్వం యీ విషయాన్ని అణచిపెట్టింది. అంతేగాక, రంగారెడ్డిగారు ఒకడుగు ముందుకువేసి, కృష్ణా పెన్నారు ప్రాజెక్టు నిర్మిస్తేగాని గండికోటకు నీరు రాదని బుకాయిస్తున్నారు. కర్నూలు కడప కాల్వ విషయంలో గూడా రాయలసీమకు చాలా అన్యాయం జరిగింది. 1900 సం॥ రంలో దీన్ని నిర్మించినపుడే 3 లక్షల ఎకరాలకు నీరు సరఫరా చేసేందుకు ఉద్దేశింపబడింది. కాని యిప్పుడు 80 వేల ఎకరాలకుమాత్రమే నీరు సరఫరా అవుతున్నది. అదనా పరిగా ఆందిక ప్రతి సం॥ రం అంతో యింతో పంటబోందుబోతున్నది. ఈ కాల్వ హెడ్‌వర్క్సును మరమ్మతు చేయడంద్వారాను, కాల్వను రెండింతలు చేయడంద్వారా 5,6 లక్షల ఎకరాలకు నీరు సరఫరా చేయవచ్చు. ఇందుకు అవసరమైన నీరంతా తుంగభద్రా రిజర్వాయరునుండి పొందవచ్చు. తుంగభద్ర రిజర్వాయరు మెట్టూరు డామ్‌కంటె 1½ రెట్లు పెద్దదని, ఇండియాలో ఉన్న డాము లన్నింటికంటెగూడా పెద్దదని గమనించాలి. చాలాకాలం క్రితం నిర్మించబడిన కె. సి. కాలువను, యీ రిజర్వాయరునుండి నీటిని పొందే వాక్కున్నది. ఈ కాలువ నుండే, గండికోట ప్రాజెక్టుకు కావలసిన నీరంతా సరఫరా చేయవచ్చు. ఈ కాలువ మరమ్మతులను 10 కోట్ల రూ.ల వ్యయంతో 2 సంవత్సరాలలో పూర్తి చేయవచ్చు. యింత తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాన్నివ్వగల యీ స్కీముయే అనుకూలమైనదంటూ పైకేగా సిఫార్సు చేసే ఖోస్లాకమిటీ మహోపకారం చేసింది.

రాయలసీమకు చెందిన [illegible] తప్పనిసరిగా రిజర్వాయరు కట్టవలసి ఉన్నది. ఎందుకంటే నందికొండ ప్రాజెక్టుక్రింద సాగయ్యే భూమి అంతటికీ కావలసిన నీరును నందికొండ వద్దనే నిల్వ చేయడానికి వీలులేదు అందువల్ల, మరోకచోట నిల్వచేయాలి. సిద్ధేశ్వరం యిందుకు చాలా అనువైన చోటు. అయితే 50 వేల ఎకరాలను మించి ముంపు లేకుండా, యిక్కడ డాముని తక్కువ ఎత్తులో కట్టాలి. ముంపు చిన్న గ్రామాలవారికి నందికొండ ప్రాజెక్టు క్రింద బంజరు భూముల ప్రభుత్వమ్మే యివ్వాలి.

ఖోస్లాకమిటీ సిఫార్సులు ఆచరణలోకి వచ్చేందుకు రాయలసీమవాసులు కెట్టింత పట్టుదలతో కృషి చేయాలి. ఇంకా ఈ సిఫార్సులను ప్లానింగు కమీషన్ మద్రాసు ప్రభుత్వము ఆమోదించాల్సివున్నది. [illegible] ప్రజలు అప్రమత్తులై ఉండాలి.

ఉద్యోగులకు అద్దె భత్యం

చిత్తూరుజిల్లాబోర్డు తీర్మానాలు

చిత్తూరు, సెప్టెంబరు 1: ఈజిల్లా బోర్డు వారు మొన్న సమావేశమై చిత్తూరులోని తమ ఉద్యోగులకు ఈసంవత్సరం ఏప్రెల్ 1 నుంచి ఒక ఏడాది పాటు ఇంటి అద్దెభత్యం ఇవ్వవలెనని తీర్మానించారు. ఎస్. పి. వెంగళరాయనాయుడుగారు అధ్యక్షత వహించారు. కార్వేటినగరంలో నిర్వహిస్తున్న బీదల శరణాలయమును మరి 6 నెలలుమాత్రం నడుపుటకు నిశ్చయించారు. మదనపల్లిలోని మహాత్మా గాంధి విద్యార్థి భవనానికి ప్రభుత్వం ఆమోదానికి లోబడి రూ1000/- విరాళమివ్వడానికి, 8 ఏండ్లుగా అధ్యక్షపదవిని సమర్థతో నిర్వహించిన వెంగళరాయనాయుడుగారి భాగా పటాన్ని సభ్యులు స్వంతచెబ్బులతో తయారు చేయించి, బోర్డు సమావేశాలలో పెట్టించాలని తీర్మానించారు. 1951-52 పరిపాలనా నివేదికను ఆమోదించారు. చిత్తూరు, తిరుత్తని చంద్రగిరి, పలమనేరు తాలూకాలలో [illegible] మరమ్మతులు [illegible] జరిపించాలని తీర్మానించారు. (స్వ. వి)

అఖిలాంధ్రవిద్యార్థి మహాసభలు

భీమవరం, ఆగస్టు 31: స్వామి సీతారాం నడుపుతున్న ఆంధ్రరాష్ట్ర ఉద్యమానికి ఎలా తోడ్పడాలో నిర్ణయించుకొనేందుకుగాను, కార్యాచరణ సంఘమును ఏర్పాటు చేసేందుకు సెప్టెంబరు 14, 15, తేదీలలో భీమవరం[illegible] అఖిలాంధ్ర విద్యార్థి మహాసభలు జరుప నిశ్చయించినట్లు భీమవరం కళాశాల విద్యార్థులు కనగాల రాఘవరావు, వి. ఆర్. [illegible], జి. కె. సత్యంగారలు తెలుపుతున్నారు.

భీమవరంలో ఆంధ్రరాష్ట్ర సత్యాగ్రహం

భీమవరం, ఆగస్టు 30: నిన్నటి రోజున శ్రీ నేపాక సింహాచలంగారి నాయకత్వాన్న, శ్రీయుతులు కొంగలి బైరాగి, పల్లికొండ వాసుదేవరావు, నాగాబత్తుల వీరాస్వామి, మరోకజట్టు మైగాపు సూర్యనారాయణగారి నాయకత్వ మన శ్రీయుతులు రామారి వరాహ నర్సింహమూర్తి, లేజోమూర్తుల వెంకట సూర్యనారాయణ, కొక్కిరిగడ్డ సూర్యనారాయణగార్లు సత్యాగ్రహం చేశారు.

యథాప్రకారంగా స్థానిక ప్రభుత్వ అఫీసులయందు రాష్ట్ర నినాదాలు చేస్తూ ప్రతి అఫీసుకు తిరిగారు. అన్నిచోట్ల పోలీసు బందోబస్తుంది.

భారత రాజ్యాంగ చట్టం చెల్లనేరదని దావా

గుంటూరు, సెప్టెంబరు 1: భారత రాజ్యాంగ చట్టం న్యాయ విరుద్ధముగాన చెల్ల నేరదని, భారత పౌరులెవ్వరినీ కూడా రాజ్యాంగ చట్టం శాసించలేదని ప్రకటించ వలసిందిగా కోరుతూ, శ్రీ కల్యాణానంత భారతీ మాంతాచార్యస్వామి, గుంటూరు సబార్డినేటు జడ్జీ కోర్టులో ఒక పిటీషన్ దాఖలు చేశారు. భారత రాజ్యాంగ చట్టము క్రింద లెజిస్లేటివ్, ఎక్జిక్యుటివ్ కార్యకలాపములు నిర్వహించకుండా ప్రభుత్వం పై శాశ్వితంగా ఇంజక్షన్‌లో జారీ చేయాలని గూడా యీ పిటీషన్‌లో కోరారు. పిటీషనరు తరఫున శ్రీయుతులు జి. ఎ. సుబ్బారావు, టి. గోపాల కృష్ణమూర్తి, డి. గోపాల కృష్ణయ్య, కె. వి. సుబ్బారావు, జి. వి. అంజనేయశర్మ, కె. చలపతిరావు, కె. కృష్ణమాణి, యక్. నరసింహశాస్త్రి జి. వెంకట్రామయ్య గారలు న్యాయవాదులుగా సబార్డినేటు జడ్జివద్ద పిటిషన్ దాఖలు చేశారు. సి. పి. సి. సెక్షన్ 26 క్రింద దావా దాఖలు చేయబడింది. వాది: విద్యాశంకర పర సమావేశ ప్రకాశ జగద్గురు కల్యాణానంద భారతీ మాంతాచార్య స్వామి మహారాజ్ వేదసర్వ పరిరక్షకులు శ్రీ శృంగేరి శ్రీ శ్రీ విరూపాక్ష పీఠం విద్యాశంకర భవనం (గుంటూరు) ప్రతివాది భారత యూనియన్.

మురుగుకాల్వలో మనిషి శవం

నెల్లూరు, సెప్టెంబరు 1: ఈ పూరి బజారు కూడలిలో, మురుగు కాలవలో ఒక శవం కనిపించింది. చనిపోయిన మనిషి [illegible] వుండేవాడనీ, కొన్ని దినములనుంచి ఏమైనా తిరుగుతున్నాడని [illegible]. (స్వ. వి.)

పాలకొల్లులో వర్తకులహర్తాళ్

పాలకొల్లు, ఆగస్టు 31: ఈ పట్టణంలో ప్రముఖ వర్తకులను బంగారు అప్పారావుగారిని అరెస్టు చేసినందుకు అసమ్మతి సూచకంగా నిన్న బట్టల, సూజి దుకాణాలు, వర్తకులు, హర్తాళ్ జరిపారు. సరుకు అప్పారావుగారిని అన్యాయముగా అరెస్టు చేశారని తెలుపుతూ జిల్లా కలెక్టరుకు, ప్రభుత్వమునకు టెలిగ్రాములు పంపారు. (స్వ. వి.)

రైలుక్రిందపడి ఇరువురు వృద్ధుల మరణం

కడప, సెప్టెంబరు 2: [illegible] ఇద్దరూ మరణించారు. (పి. టి. ఐ.)

క్రీడారంగం:

ఇండియా - హాంప్‌షైర్ క్రికెట్ మాచ్ డ్రా

బోర్నమౌత్, సెప్టెంబరు 3: ఇండియా క్రికెట్ జట్టుతో పోటీలో వలెనే హాంప్‌షైర్ జట్టుతో పోటీలో కూడా ఇండియా జట్టు 6 పరుగులు కొరతలవల్ల గెలుపొందలేకపోయింది. అందువల్ల ఈ మాచ్ కూడా డ్రా అయింది.

నేడు హాంప్‌షైర్ రెండో ఇన్నింగ్స్ కొనసాగించారు. లంచ్ తర్వాత ఆట ఇంకా 100 నిమిషాలు సాగుతుండనగా హాంప్‌షైర్ 8 వికెట్లకు 160 పరుగులుమాత్రమే చేశారు. ఆ తర్వాత షాకిల్‌టన్, డేర్ 46 పరుగులు తీశారు. వాల్కెర్డరూ అవుటుకావుండా నే 206 కి డిక్లేర్ చేశారు.

ఇండియా రెండో ఇన్నింగ్స్ ఆడేందుకు ఇక 55 నిమిషాల వ్యవధి మాత్రమే వుంది. ఆట గెలవాలంటే ఆ వ్యవధిలో 106 పరుగులు తీయవలసి వుంది. హెచ్. జి. గయక్వాడ్, రామచంద్, సులాంఅహ్మద్‌లు ఆటలో పాల్గొనకపోయినా, ఉమ్రిగర్ ఆడే స్థితిలో లేకపోయినా ఇండియా టీము 8 వికెట్లకు 100 పరుగులు చేశారు. పరుగులు త్వరగా చేయాలనే తొందరలో విసురుగా ఆడి వికెట్లు కోల్పోయారు. జి. కె. గయక్వాడ్ చకచకా 25 పరుగులు సంపాదించారు. రుడకు 6 పరుగులు తీయవలసివుండగా వేళ అయిపోయినందున మాచ్ డ్రా అయింది.

ఇండియా - ఆఫ్ఘనిస్థాన స్నేహబంధం

ఆటగాండ్ల రాకపోకలవల్ల దృఢమవగలదని షా ప్రకటన

కాబూల్, సెప్టెంబరు 2: ఇండియా ఆఫ్ఘనిస్థాన స్నేహబంధం ఉభయ దేశాల ఆటగాండ్లు ఒకరిదేశాని కింకొరు వస్తూ పోతూ వుండడంవల్ల దృఢతరం కాగలదని ఆఫ్ఘనిస్థాన్ ప్రభువు మహమ్మద్ అమీర్ షా అన్నారు. యీ ఏడాది ఆఫ్ఘనిస్థాన్ స్వాతంత్ర్యోత్సవాలలో పాల్గొన్న ధ్యాన్‌చంద్ హాకీ టీమునుషా ఆహ్వానించి, ఆదరించారు. ఆ సందర్భంలోనే పై అభిప్రాయం వెలిబుచ్చారు. హాకీ ఆటను ఆఫ్ఘనులు ఇండియనులవద్ద నేర్చుకొన్నారనీ, తాము నేర్చుకొన్న ఫలితాన్ని శిష్యులు గురువులకు బాగాకనపరుస్తారని తాము శిస్తున్నారనీకూడా షా అన్నారు.

ధ్యానచంద్ హాకీటీము కాబూలులో రెండు మాచ్‌లలో పాల్గొన్నారు. ఒకటి కాబూల్ 11 గురితో అది ఎవరికీ గోలుకాకుండా డ్రా అయింది. రెండోది కాబూలు విశ్వవిద్యాలయ 11 గురితో ఇందులో ఇండియా టీము నాలుగు గోలులు కొట్టి గెల్చారు. మొదటి మాచ్ తర్వాత ఆఫ్ఘనిస్థాన్ ప్రధానమంత్రి ఇండియా టీమును ఆహ్వానించి, ఆదరించి షా వెల్లడించిన అభిప్రాయాలే వెల్లడించారు. ధ్యాన్‌చంద్, టీము కెప్టెను సర్దార్ గుర్చరన్ సింగు, ఆఫ్ఘన్లు తమకు చూపిన ఆదరాభిమానాలను బహుధా ప్రశంసించారు. ఈ టీము తిరిగి ఇండియాకు బయలుదేరేముందు ఆఫ్ఘనిస్థాన్ ప్రధానమంత్రీ, ఇండియా రాయబారి విడివిడిగా వీరి గౌరవార్థం విందులు చేశారు.

బెంగుళూరు స్టేడియం అభివృద్ధి

బెంగుళూరు, సెప్టెంబరు 2: ఈ పూరికి త్వరలో సర్వ ఆధునిక సౌకర్యాలుగల స్టేడియం, నగర మధ్యంలో, సమకూరనున్నది. కబ్బన్ పార్కువద్ద 6 సంవత్సరాల క్రితం కట్టిన ఒలింపిక్ స్టేడియము నే 15 లక్షల రూపాయలు పెట్టి తను మార్పులతో అభివృద్ధి చేస్తారు.

బస్సురేట్లపై సర్‌చార్జి

కేంద్ర రవాణా సలహాసంఘ చర్చల ధోరణి

మదరాసు, సెప్టెంబరు 2: మద్రాసు ప్రభుత్వ ట్రాన్స్‌పోర్టు మంత్రి డా॥ యు. కృష్ణరావు ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగార్లు ఢిల్లీలో గత వారమందు జరిగిన కేంద్ర రోడ్డు ట్రాన్స్‌పోర్టు బోర్డు సమావేశమునకు హాజరై తిరిగి వచ్చారు.

బస్సు రేట్లపై సర్చార్జి విషయమై ఈ సభలో ప్రసక్తి వచ్చినదనియు దేశమంతటా ఒకే సమాన మైన పద్ధతి ప్రమాణము ఉండడం మంచిదని కేంద్రప్రభుత్వంవారు సూచించినారనియు, మదరాసు రాష్ట్రంలో రాబడి తక్కువై యుండుటవల్ల పై సలహాను అనుసరించుటకు సాధ్యపడదని మద్రాసుమంత్రులు చెప్పినట్లును తెలియుచున్నది.

ఆరోగ్య భీమా స్కీము నిర్వహణ ఢిల్లీలో బాగా జరుగుచున్న సంగతి తెలిసికొని మన రాష్ట్రంలో ఆ స్కీమును కొద్ది మార్పులతో అమలు జరిపేందుకు ఆలోచిస్తున్నామని డా॥ కృష్ణరావుగారు చెప్పారు.

గ్రామాభ్యుదయ మంత్రి పర్యటన

గ్రామాభ్యుదయ మంత్రి శ్రీ ఎస్. [illegible] తేదీ ఉదయం మదరాసుకు తిరిగి వస్తారు.

ఈజిప్టు మంత్రివర్గ పునర్నిర్మాణం

సైనికాధికారులే వ్యవసాయ సంస్కరణల అమలుపరిచే సూచన

కైరో, సెప్టెంబరు 2: ఈజిప్టు ప్రధానమంత్రి అలీ మాహర్ వచ్చే వారాంతాన తన మంత్రివర్గాన్ని పునర్నిర్మించ గలరనీ, వ్యవసాయ పారిశ్రామిక అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయపరచి వాటిని క్రమబద్ధంగా అములుపరచే నిమిత్తం జాతీయ అభివృద్ధిశాఖ అంటూ ప్రత్యేకమైన పోర్టుఫోలియో ఒకటి క్రొత్తది ఏర్పాటు చేయగలవనీ తెలుస్తున్నది.

ప్రస్తుతం మంత్రులుగా వున్న వారిని ముగ్గుర్ని బైటికి పంపివేసి క్రొత్తవారిని నలుగుర్ని తెచ్చుకోవాలని ప్రధానమంత్రి ఉద్దేశ్యం. వ్యవసాయసంస్కరణలను అములుజరపడానికి ప్రభుత్వోద్యోగులు తగినంతమంది సముగ్రులైన వారు కన్పించని పక్షంలో సైనికాధికారులకే పూనుకొని ఆపని నిర్వహించగలరని తెలుస్తున్నది. ఈజిప్షన్ ప్రభుత్వం విదేశాలవద్దనుంచి ముఖ్యంగా అమెరికావద్దగర సాంకేతిక ఆర్థిక సహాయం సంపాదించాలనిఆతురపడుతుంది. చతుస్సూత్రి ప్రణాళికక్రింద అమెరికా ప్రభుత్వం ఈజిప్టుకు అప్పుడే సహాయంచేయటం ప్రారంభించింది. అమెరికాలోని పైవేటు పెట్టుబడిదారుల సహాయంకూడ ఈజిప్టుకు త్వరలోనే లభ్యం కాగలదని అనుకుంటున్నారు.

మాజీ వ్యవసాయమంత్రి మహమ్మద్ షా అలీని ప్రభుత్వం ఈవేళ అరెస్టు చేసింది, ఈ అరెస్టుకు కారణాలేమిటో వెల్లడి చేయబడలేదు.

మదరాసు మార్కెటు

వేరుశనగ వ్యాపారం

మదరాసు, సెప్టెంబరు 1: దక్షిణదేశాన వేరుసెనగ పండే జిల్లాలలో గతవారంలో వానలు పడడంవల్లను పొల్లాచ్చి ప్రాంతంలో వేరుసెనగ కొత్త పంటరావడం చేతను నూనెకు కలకత్తా నుండి గిరాకి మందగించడం చేతను యిటీవల పెరుగుతూ వచ్చిన వేరుసెనగ పప్పు, ముఖ్యంగా నూనె ధరలు గతివారంలో కొంతవరకు క్షీణింపబడింది. మదరాసుకూ వేరుసెనగపప్పు విశేషంగా రాలేదు. ధరకూడా సామకంగా నుండినది. దక్షిణార్కాడు మార్కెటులో సరుకు ఎక్కువ రావడం చేత మరమిల్లులవారు అక్కడే కొంటున్నారు. ధరకూడా రూ 170 నుండి రూ 160-162 వరకు తగ్గింది. పొల్లాచిలో కొత్త పంట సరుకు రోజూ సుమారు 6000 బస్తాలు వస్తున్నాయి. ఈ సరుకు తడిగా నున్నందున అవి మిల్లులకు రావటానికి ఒక వారం రోజులు పట్టవచ్చు. ప్రస్తుతం మంచిరకం ధర రూ 150-155 అయి ఉన్నది. వచ్చే వారాలలో సరుకు యింకా ఎక్కువగా అందేటప్పుడు ధరలు యింకా పడిపోవచ్చును. ఈ ప్రాంతాన నుండి నూనె కూడా కొద్ది వారాలలో రాగలను. నూనెధర రూ 295-296 యుండవచ్చును. కలకత్తా నుండి గిరాకి మందగించినందున నూనె ధర ఒక మారు దిగజారింది రెడీ నూనె రూ 342 నుండి రూ 310 వరకు తగ్గింది.

తోళ్ళ వ్యాపారం

స్థానికంగా పదును చేసిన ఆవుతోలు వ్యాపారం బాగా సాగింది. ధరకూడా పౌను 1కి ఒకణా నుండి రెండణాల వరకు అన్ని రకాలకు పెరిగింది. ఆగస్టులో బ్రిటనుకు 4250 బేళ్లు ఎగుమతి అయినవి. పదును చేసిన ఆవుదూడ చర్మము వ్యాపారంలో కూడా సామాన్యంగా గిరాకి బాగానే యుండి వ్యాపారం జరిగింది. స్థానికధర పౌను 1కి రెండణాల నుండి మూడు అణాల వరకు పెరిగింది. పదును చేసిన గేదతోలుకు సయితం మంచి గిరాకి యుండింది. పదును చేసిన గొర్రె, మేక చర్మాలు కూడా ఎక్కువ ధరలకు విక్రయం జరిగింది.

గతపక్షదినములలో మదరాసు నుండి యీ క్రింది బేళ్లు ఎగుమతి అయినవి. బ్రిటనుకు 1251 బేళ్లు పదును చేసిన ఆవుతోలు 80 బేళ్ల పదును చేసిన ఆవుదూడ చర్మము. 73 బేళ్ల పదును చేసిన గేదతోలు 70 బేళ్ల పదును చేసిన గేదదూడ చర్మము 282 బేళ్ల పదును చేసిన మేకచర్మము 178 బేళ్ల గొర్రె చర్మము.

ఐరోపాఖండానికి 361 బేళ్ల పదును చేసిన మేక చర్మ 20 బేళ్ల గొర్రెచర్మం 5 బేళ్ల ఉప్పువాన వేసిన మేక చర్మం జపానుకు 114 బేళ్ల పదును చేసిన గొర్రె చర్మం.